

రాజన్న క్షేత్రం..
భక్త జనసంద్రం

- బద్దిపోచమ్మ ఆలయంలో బోనాల సందడి

◆ వేములవాడ


రాజన్న ఆలయ ఆవరణలో భక్తుల సందడి

8

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20 రాజన్న సిరిసిల్ల

బుధవారం | 16-8-2017



- సకల జనుల సంక్షేమమే మా లక్ష్యం
- అన్ని రంగాల్లో అగ్రగామిగా ధార్మిక, కార్మికక్షేత్రంగా రాజన్న సిరిసిల్ల జిల్లా
- ఓడీఎఫ్‌తో జిల్లాకు దేశవ్యాప్త ఖ్యాతి
- మరమగ్గాల కార్మికులకు చేతి నిండా పని కోసం రూ.225 కోట్ల బట్ట ఉత్పత్తి
- 50 శాతం రాయితీతో కార్మికులకు వర్క్‌షెడ్, మరమగ్గాలు
- 60 ఎకరాల్లో అపెరల్ పార్కు నిర్మాణం
- 24 గంటల కరెంట్ సరఫరాలో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు
- రూ.1465 కోట్లతో సాగునీటి ప్రాజెక్టులు.. కరువు జిల్లా సస్యశ్యామలం
- రూ 400 కోట్లతో వేములవాడ ధార్మిక క్షేత్రంగా అభివృద్ధి
- సిరిసిల్లకు 50 పడకల మాతా శిశు సంరక్షణ కేంద్రం మంజూరు
- పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే.తారకరామారావు
- జిల్లా కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

విద్యార్థుల ప్రదర్శనలు

రాజన్న ఆలయ నమూనా శకట ప్రదర్శన

గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి కేటీఆర్

ప్రజల అండదండలే
తిరుగు లేని ఆత్మబలం..

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల



స్వాతంత్ర్య వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

త్రివర్ణశోభితం..

- ఉప్పొంగిన దేశభక్తి.. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- సంక్షేమాన్ని చాటుతూ శకటాల ప్రదర్శన

9 11

షటిల్ క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు

● జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతున్న జిల్లా క్రీడాకారులు
● రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణకు కృషి
● జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ కార్యదర్శి పి ఉపేందర్‌రావు



ఇంటర్వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: జాతీయ స్థాయిలో జిల్లా క్రీడాకారులు పాల్గొంటూ ప్రతిభ చాటుతున్నారని జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ కార్యదర్శి పి.ఉపేందర్‌రావు అన్నారు. జిల్లాలో ఈ క్రీడకు మంచి గుర్తింపు ఉందని ఈ సంవత్సరం జిల్లాలో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణకు కృషి చేస్తున్నామని,ఇటీవల జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు సాయి క్రీడా అకాడమికి ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణమని ఆంధ్రజ్యోతికి ఉపేందర్‌రావు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్ర: జిల్లా క్రీడాకారుల ప్రతిభ ఎలా ఉంది?

జ: జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ చాటుతున్నారు. అసోసియేషన్ నేతృత్వంలో పలు రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించగా క్రీడాకారులు రాణిస్తున్నారు. క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి వారిని మున్ముందు జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతాం. జిల్లా నుంచి ఇటీవల ఇద్దరు క్రీడాకారులు సాయి క్రీడా అకాడమికి ఎంపికయ్యారు.

ప్ర: బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ఉద్యోగావకాశాలు ఎలా ఉన్నాయి?

జ: జాతీయ క్రీడల్లో పాల్గొన్న బ్యాడ్మింటన్ క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంది. యువ క్రీడాకారులు వారి ప్రతిభతో అభివృద్ధిలోకి వస్తున్నారు. బ్యాడ్మింటన్ క్రీడాకారులకు బ్యాంకులు, రైల్వేస్, సర్వీసెస్, పోలీసు సంస్థలు ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నాయి.

ప్ర: క్రీడాభివృద్ధికి మీరు తీసుకుంటున్న చర్యలేమిటి?

జ: జిల్లా కేంద్రంలో రెండే రెండు ఇండోర్ కోర్టులున్నాయి. వాటిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. ఉన్న అవకాశా లను సద్వినియోగం చేసుకునేలా క్రీడాకారులకు శిక్షణను ఇస్తున్నాం. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వారికి క్రీడా దుస్తులతో పాటు ప్రయాణ భత్యాలను అందిస్తున్నాం. ప్రతి సంవత్సరం వేసవిలో ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నాం.

ప్ర: మీ భవిష్యత్తు కార్యక్రమాలేమిటి?

జ: జిల్లాలో ప్రతిభ గల క్రీడాకారులు అనేక మంది ఉన్నారు. వారిలోని ప్రతిభను గుర్తించేందుకు గ్రామ స్థాయిలో శిక్షణ శిబిరాలతో పాటు పోటీలను నిర్వహించాం. జిల్లాలో ఒక ప్రత్యేక ఇండోర్ స్టేడియాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం. ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్ర స్థాయి క్రీడలను జిల్లా కేంద్రంలో నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణను అందించేందుకు కోచ్‌ను క్రీడా శాఖ తరపున నియమించేందుకు కృషి చేస్తున్నాం.

ప్ర: మీ క్రీడా నేపథ్యం ఏమిటి?

జ: నేను గత 30 సంవత్సరాలుగా షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారునిగా అనేక రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. జిల్లా షటిల్ బ్యాడ్మింటటెన్ అసోసియేషన్ కార్యదర్శిగా గత 30 సంవత్సరాలుగా ఉంటూ జిల్లాలో ఈ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నాను. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుక వచ్చాను.

ఛాంపియన్స్‌గా నిలుస్తాం..

ఖేల్

● గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న జిల్లా ఖో-ఖో క్రీడాకారిణిలు ● 17 నుంచి రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలు
● ముమ్మర సాధనలో జిల్లా బాలికల జట్టు ● ఈ నెల 7 నుంచి సాగుతున్న శిక్షణ శిబిరం



జిల్లా సీనియర్ బాలికల ఖోఖో జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్: లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ లక్ష్యాన్ని అనునిత్యం అన్వయించుకుంటూ ముందుకు పోతే ఏ రంగంలోనైనా విజయాలు వరిస్తాయి. ఈ నేపథ్యంలో సీనియర్ బాలికల ఖో-ఖో జిల్లా జట్టు ఆత్మవిశ్వాసాన్నే ఆలంబనగా చేసుకొని విజయం కోసం కఠోర సాధనలో పాల్గొంటోంది. జిల్లాలో మరే క్రీడకులేని ఆదరణ ఖో-ఖో క్రీడకు ఉండడంతో జిల్లా కేంద్రానికి సమీపంలోని ఎల్ఎండీ కేంద్రీయ విద్యాలయ మైదానంలో సీనియర్ బాలికల ఖో-ఖో జిల్లా జట్టుకు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రంగారెడ్డిలోని సరూర్‌నగర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి సీనియర్ ఖో-ఖో పోటీలు జరుగునున్నాయి. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఎంపిక చేసిన బాలికలతో కూడిన జట్టుకు ఈ నెల 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు పర్యాయాలు ఈ శిబిరాలను నిర్వహిస్తుండడంతో జిల్లా జట్టు పటిష్టంగా తయారవుతోంది. ఈ శిబిరాన్ని జిల్లా ఖో-ఖో సంఘ అడహక్ కమిటీ సభ్యుడు వై మహేందర్‌రావు పర్యవేక్షిస్తుండగా బాలికల జట్టుకు ఆర్ తిరుపతిరెడ్డి కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. శిబిరంలో పాల్గొంటున్న వివిధ ప్రాంతాల క్రీడాకారిణిలను ఆంధ్రజ్యోతి పలకరించగా వారి అభిప్రాయాలు వారి మాటల్లోనే...



ఖోఖో క్రీడలో శిక్షణ పొందుతున్న బాలికలు

సత్తా చాటుతాం :బి లిఖిత, వేంపేట



గతంలో నాలుగు సార్లు జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొన్నాను. జిల్లా స్థాయి పోటీల్లో మంచి ప్రతిభను చాటాం. రాష్ట్ర ఛాంపియన్స్‌గా నిలుస్తాం. శిక్షణ శిబిరం బాగుంది. అనేక మెళకువల్లో శిక్షణ తీసుకుంటున్నాం. ప్రతిరోజు మూడుసార్లు శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. శిబిరంలో ఉత్సాహంగా పాల్గొంటున్నాం.

శిక్షణ ఉపయోగకరంగా ఉంది : జి నవ్య,



జిల్లా జట్టుకు నిర్వహిస్తున్న ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంది. గతంలో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. క్రీడాకారులందరికీ ఆటలతోపాటు చదువు కూడా ముఖ్యమే. శిక్షణ బాగుంది. అన్ని మెళకువల్లో శిక్షణ పొందుతున్నాం. జాతీయ స్థాయిలో ప్రతిభచాటిన క్రీడాకారిణిలకు ప్రత్యేక పారితోషికాలను అందించాలి.

ఖో-ఖో అంటే నాకు ప్రాణం: ఎస్ అపర్ణ, నగునూరు



గ్రామీణ క్రీడ ఖో-ఖో అంటే నాకు ప్రాణం. గతంలో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పలు ఖో-ఖో పోటీల్లో పాల్గొన్నాను. క్రీడల్లో ప్రతిభ చాటుతూ చదువులోను రాణిస్తున్నాను. గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించాలి. ఈ పోటీల్లో విజేతలుగా నిలుస్తాం. జిల్లా పేరును నిలబెడతాం.

క్రీడాకారిణులు ప్రతిభ చాటుతున్నారు..

● ఆర్ తిరుపతిరెడ్డి, బాలికల జట్టు కోచ్



రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీల్లో జిల్లా జట్టు సత్తా చాటుతుంది. శిక్షణ శిబిరంలో ముమ్మర సాధన చేశారు. తప్పక ఫలితం దక్కుతుంది. అఫెన్సింగ్, డిఫెన్సింగ్‌లలో జట్టు పటిష్టంగా ఉంది. ఖో-ఖోలో గ్రామీణ క్రీడాకారిణిలు మంచి ప్రతిభ చాటుతున్నారు. మన జట్టు ఛాంపియన్స్‌గా నిలిచే అవకాశాలు ఉన్నాయి.

జిల్లా జట్టు సమతుల్యంగా ఉంది

● ఎం ఇందు, మెట్‌పల్లి



ఈ శిక్షణ శిబిరం బాగుంది. జిల్లా జట్టు ఛేజింగ్, రన్నింగ్ రెంటిలో సమతుల్యంగా ఉంది. జట్టులో జాతీయస్థాయి క్రీడాకారిణిలుండటం మనకు శుభ పరిణామం. ఈ రాష్ట్ర పోటీల్లో విజేతలుగా నిలిచేందుకు కృషి చేస్తాం. గతంలో రెండు రాష్ట్ర, ఒక జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. జిల్లాకు ప్రత్యేక ఖోఖో కోచ్‌ను నియమించాలి.

ఇల్లందకుంట ఆలయ సమాచారం

ఇల్లందకుంట: అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడుతుంది. భక్తుల సౌకర్యార్థం పాలకవర్గం వివిధ రకాలైన ఆర్జిత సేవలను అందుబాటులో ఉంచింది. వచ్చే శ్రావణ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు పెద్దఎత్తున తరలి వస్తారని భావించిన పాలకవర్గం ఏర్పాట్లు చేస్తుంది.

ఉదయం 3:45 గంటలకు మంగళ వాయిద్యాలు
4:30 గంటలకు సుప్రభాతం
5 గంటలకు పూజ కార్యక్రమాలు
6 గంటల నుంచి 7గంటల వరకు ఆరాధన
7 గంటల నుంచి 11:50 గంటల వరకు స్వామివారి దర్శనం, తీర్థ ప్రసాద వితరణ, అర్చన, ఆర్జిత సేవలు జరుపబడును.
మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం, రాజభోగం, ఆరగింపు
● 12గంటల నుంచి 6గంటల వరకు స్వామివారి సర్వదర్శనం



సాయంత్రం: 6 నుంచి 7:30 గంటల వరకు స్వామి వారి లఘు దర్శనం
రాత్రి 10 గంటలకు ద్వార బంధనం

ప్రాథమిక స్థాయి నుంచే వ్యాయామ విద్యను ప్రవేశ పెట్టాలి

● జిల్లా పెటా సభ్యుడు డీ రమేశ్

కరీంనగర్ స్పోర్ట్స్: ప్రస్తుతం ఉన్నత పాఠశాల ల్లోనే వ్యాయామ విద్యను అందిస్తున్నారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయుల పోస్టులను కూడా ఉన్నత పాఠశాలలకే మంజూరు చేస్తున్నారు. దీంతో చిన్నతనంలో వ్యాయామ విద్య, ఆటలకు విద్యార్థులు దూరమవుతున్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు, చిన్న తనంలో విద్యార్థులను శరీరకంగా, మానసికంగా అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రాథమిక స్థాయి నుంచే వ్యాయామ విద్యను ప్రవేశ పెట్టాలి. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పాఠశాల స్థాయిలో ఆటలకు అవసరమైన నిధులను ప్రభుత్వం అందించాలి. అప్పుడే విద్యార్థులు, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనగలుగుతారు. క్రీ డా మైదానాలు లేని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడాక్రీడా మైదానాలను ఏర్పాటు చేయాలి. పాఠశాలల్లోని ఇతర ఉపాధ్యాయులకు ఇస్తున్నట్లుగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు సంవత్సరానికి రెండు పర్యాయాలు ఓరియెంటేషన్ శిక్షణను అందించాలి.



ఉద్యోగి వాయిస్

త్రివర్ణశోభితం..

- ఉప్పొంగిన దేశభక్తి.. ఆకట్టుకున్న సాంస్కృతిక వేడుకలు
- సంక్షేమాన్ని చాటుతూ శకటాల ప్రదర్శన
- లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ
- ప్రశంసించిన మంత్రి కేటీఆర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : దేశ ప్రజలందరూ మతాలకతీతంగా జరుపుకునే స్వాతంత్ర్య దిన సంబరాలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్వాతంత్ర్య వేడుకలను పురపాలక ఐటీ శాఖ మంత్రి కే.తారకరామారావు జాతీయ పతాక విష్కరణతో ప్రారంభించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చాటుతూ జిల్లాలోని వివిధ శాఖలు నిర్వహించిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. డీఆర్ డీఏ, ఆరోగ్యశాఖ, చేనేత జౌళి శాఖ శకటాలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందుకోగా ప్రత్యేక కేటగిరీ కింద వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి రథాన్ని ఎంపిక చేశారు. దేశభక్తిని చాటుతూ చిన్నారుల నృత్యాలు అందరిని అలరించాయి. వివిధ శాఖలు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. మంత్రి కేటీఆర్ ప్రభుత్వ శాఖల ఉద్యో గులకు ప్రశంసాపత్రాలను అందించారు. స్టాళ్లను ఏర్పాటు చేసిన శాఖలను ప్రశంసించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రుబెల్లా వ్యాక్సిన్ అవగాహన ప్రదర్శన నిర్వ హించారు. వేములవాడ ఎమ్మెల్యే సీహెచ్ రమేష్ బాబు వివిధ శాఖల స్టాళ్లను ప్రారంభించారు. స్టాళ్ల లో కేసీఆర్, కేటీఆర్ ఇతర నాయకుల చిత్రాలను, చాక్‌పీస్‌లపై తయారు చేసిన చిత్రాలు ఆకట్టుకు న్నాయి. పోలీస్‌శాఖ, క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన సచిన్, యంగ్ క్రికెట్ క్లబ్‌లకు మంత్రి కేటీఆర్ ట్రోఫీలను అందజేశారు.


విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

ఆస్తుల పంపిణీ

స్వాతంత్ర్య దిన వేడుకల్లో భాగంగా వివిధ పథకా ల కింద ఎంపికైన లబ్ధిదారులకు మంత్రి కేటీఆర్ ఆస్తులను పంపిణీ చేశారు. బ్యాంకు లింకేజీ కింద పొదుపు సంఘాలకు డీఆర్‌డీవో ద్వారా రూ.20.52 కోట్లు, స్త్రీనిధి రూ.12 కోట్లు, జీఎం పరిశ్రమలకు రూ.74 లక్షల సబ్సిడీని అందజేశారు. మెప్మా ద్వారా బ్యాంక్ లింకేజీ కోసం రూ.2.50 కోట్లు, వ్యక్తిగత రుణాలకు రూ.9 లక్షలు, ముద్ర రుణాలు రూ.3 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. భూమి కొనుగోలుకు సంబంధించి గంభీరావుపేట, కోనరావు పేట, ఇల్లంతకుంట మండలాల్లోని 93 మంది నుంచి కొన్న భూమలకు సంబంధించిన చెక్కులను అందించారు. భూ పంపిణీలో భాగంగా 185 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లను అందించారు.

సిరిసిల్ల జిల్లా గీతం సిడీ ఆవిష్కరణ

సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్వాతంత్ర్య దిన వేడుకల్లో భాగంగా సినీ గేయ రచయిత వడ్డేపల్లి కృష్ణ రచనలో రాజన్న సిరిసిల్ల జిల్లా గీతం సీడీని వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, కలెక్టర్ కృష్ణభాస్కర్, జడ్పీ చైర్మన్ తుల ఉమ, ఎస్పీ విశ్వజిత్ కాంపాటి, జాయింట్ కలెక్టర్ యాస్మిన్ బాషా, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీవో పాండు రంగ, మాజీ ఎమ్మెల్యే ఆర్ పాపారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అకునూరి శంకరయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, మార్కెట్ కమిటీ చైర్మన్ జిందం చక్రపాణి, మహిళా అర్గనైజర్ గుగులోతు రేణ, వెలమ సంక్షేమ మండలి జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, జడ్పీటీసీ తోట ఆగయ్య, మాజీ చైర్మన్ గడ్డం నర్సయ్య, సెస్ చైర్మన్ దోర్నాల లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాల ప్రదానం

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, పోలీస్ సిబ్బందికి పురపాలక, ఐటీ శాఖమంత్రి కేతారకరామారావు ప్రశంసా పత్రాల ను అందించి అభినందించారు. మంగళవారం సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్వాతంత్ర్య దిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పరిపాలన రంగంలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌భాషా, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీవో పాండురంగలతోపాటు జిల్లాస్థాయి అధికారులు, ఇతర సిబ్బందికి ప్రశంసాపత్రాలను మంత్రి అందించారు.

రెవెన్యూశాఖలో జాయింట్ కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాషా, తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయీస్ ఇన్‌సెంటివ్ స్కీం కింద డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, విద్యాశాఖ ద్వారా ఎంఈవో మంకు రాజయ్య, వైద్య ఆరోగ్య శాఖలో మహ్మద్ ఇజియాజ్, రెవెన్యూలో మాండ్ల నారాయణ, జిల్లాస్థాయి అధికారుల్లో ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో ఆర్డీవో ఎన్.పాండురంగ, డీపీఆర్వో మామిండ్ల దశరథం, డీఈవో రాధాకిషన్, పశుసంవర్ధకశాఖ అధికారి కాంతయ్యసేన, జౌళి శాఖ ఏడీ అశోక్‌రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తిరుపతి, ఆర్‌అండ్ బీ ఈఈ విఘ్నేశ్వర్‌రెడ్డి, సివిల్ సప్లయ్ అధికారి సి.పద్మ, మేనేజర్ ఎం శ్రీకాంత్, డీఐవో డాక్టర్ అరుణ, ఏపీవో ప్రదీప్‌కుమార్,కలెక్టరేట్ ఉద్యోగుల్లో ఏవో గంగయ్య, డీ.సూపరింటెండెంట్ ప్రభాకర్, రామకృష్ణ, సీ.సూపరింటెండెంట్, అరవింద్ జీ.సూపరింటెండెంట్ సీనియర్ అసిస్టెంట్ జి రాజు, జూనియర్ అసిస్టెంట్ జ్యోతి రాణి, కలెక్టర్ సీసీ ఎం నాగరాజు, కె ప్రవీణ్‌కుమార్, జేసీ సీసీ రమణ, డీఆర్వో సీసీ రాజు, ఓఎస్ భూమయ్య, వీఆర్‌ఏ కవిత, జేసీ డ్రైవర్ పాషా, ఏఆర్‌పీసీ ఇమ్రాన్, ప్రవీణ్, డ్రైవర్లు మేఘరాజు, డిరాజు, ఆఫీస్ సబార్డినేట్ ఎండీ రెహ్మాన్, రెవెన్యూ డివిజన్‌స్థాయిలో సిరిసిల్ల తహసీల్దార్ ఎస్‌రాజు, వేములవాడ రూరల్ తహసీల్దార్ పి మునీందర్, ఎల్లారెడ్డిపేట డీటీ మధుసూదన్‌రెడ్డి, ముస్తాబాద్ డీటీ విజయ్‌కుమార్, బోయిన్‌పల్లి డీటీ లీలారాణి, ఎస్‌డీసీ డీటీ మారుతిరెడ్డి, చందుర్తి గిరిదవర్ నజీర్, గంభీరావుపేట గిరిదవ ర్ కార్తీక్, వేములవాడ ఎస్‌ఏ నవీన్, వీఆర్వోలు చంద్రమోహన్, ప్రవీణ్, అమరేందర్, మహేందర్, వీర్నపల్లి ఓఎస్ సాయికృష్ణ, వీఆర్‌ఏలు మామిడి శోభ, అజంత, లక్ష్మీపతి, వ్యవసాయశాఖ నుంచి ఎల్లారెడ్డి పేట ఎంఏవో భూంరెడ్డి, సిరిసిల్ల ఏవో అనిత, విద్యాశాఖనుంచి ముస్తాబాద్ ఎంఈవో అశోక్‌రావు, టైపిస్ట్ కె మధు, అటవీశాఖనుంచి ఎఫ్‌ఎస్‌వో జె.శ్రీనివాస్, ఎఫ్‌బీవో విజయ, సహకారశాఖలో డీసీవో ఏఆర్‌టీ రాజేంద్రప్రసాద్, విద్యుత్ విభాగంలో గంభీరావుపేట ఏఏవో కె శోభారాణి, జేఏవో వెంకటేశం, ఇంజనీరింగ్ విభాగం లో ఐఅండ్‌క్యాడ్ ఏఈ సమర్‌సేన్, ఎం వెంకట్‌రెడ్డి, పీఆర్‌ఏఈ సాయికృష్ణరావు, పీఆర్ ఆపరేటర్ టి.సునీత, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సుమలత, ఏఈ రవిశంకర్, చేనేత జౌళిశాఖ నుంచి కమ్యూనిటీ ఫెసిలెటర్లు ఎస్ కమలాకర్, ఆడెపు నరేష్, ఉద్యానవన శాఖ నుంచి సీహెచ్‌వో కె నిరోషా, వైద్య ఆరోగ్య శాఖ నుంచి టీఏ ఎండీ యూనస్, మున్సిపల్ టీపీవో ఎస్‌కె అన్సారీ, పంచాయతీరాజ్ శాఖ నుంచి జేఏ శ్రావణ్ కుమార్, గంభీరావుపేట ఈవో ప్రమీల, చిప్పలపల్లి సర్పంచ్ దేవయ్య, రేపాక కవిత, విలాసాగర్ గంగతిలక్, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ కె మల్లేశం, కె వేణుగోపాల్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఎస్‌ఐ సమ్మయ్య, కానిస్టేబుల్ లత, సమాచారశాఖ టీఎస్‌ఎస్ ఆర్టిస్ట్ డి ప్రకాష్, గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి ఎంపీడీవో సీహెచ్ మదన్‌మోహన్, ఏపీవో పాపారావు, మేనేజర్ లింగమూర్తి, ఎపీఎం పర్శారాములు, ఎఏ సురేందర్, లక్ష్మణాచారి, చంద్రయ్య, రాజనర్సయ్య, టి నాగరాజు, వెంకటయ్య, వీరాచారి, వి.శ్రీనివాసరెడ్డి, పూర్ణచందర్, శ్రీదేవి, స్నేహ, శ్రీనివాసరెడ్డి, వెంకట రమణ, వెంకటేశం, ఆదర్శ, ల్యాండ్ రికార్డ్ ఇన్‌స్పెక్టర్ సర్వేయర్ శ్రీనివాస్ ప్రశంసాపత్రాలను అందుకున్నారు.రవాణా శాఖ నుంచి రామచంద్రం, నాగకృష్ణ, ట్రెజరీ అకౌంటెంట్ శ్రీధర్, పశు సంవర్ధక శాఖ నుంచి డాక్టర్ అంజిరెడ్డి, డాక్టర్ ప్రశాంత్‌రెడ్డి, ఎల్.తిరుమల, సంక్షేమశాఖ నుంచి కె.రాజేందర్, ఎం రాజ్‌కుమార్, కె వాణిశ్రీ, పి రామాచార్యులు, సీహెచ్ రాజేశ్వరి, ఓ.శ్రీదేవిలు ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

పోలీస్ శాఖలో..

సిరిసిల్ల సీఐ సీహెచ్ శ్రీనివాసరావు, చందుర్తి సీఐ కె.విజయ్‌కుమార్, వేములవాడ టౌన్ సీఐ ఎ శ్రీనివాస్, సిరిసిల్ల ఆర్‌ఐ శశిధర్, ఆర్‌ఎస్‌ఐ శైలేందర్, ఆర్‌ఎస్‌ఐ కిరణ్‌కుమార్, ముస్తాబాద్ ఎస్‌ఐ ప్రవీణ్, తంగళ్లపల్లి ఎస్‌ఐ వెంకటకృష్ణ, వేము లవాడ ఎస్‌ఐ ఉపేందర్, చందుర్తి ఎస్‌ఐ శివకేశవులు, సిరిసిల్ల టౌన్‌ఎస్‌ఐ చంద్ర శేఖర్, జూనియర్ అసిస్టెంట్‌లు ఎం.రాము, రెహానా సుల్తానా, ఎఆర్‌ఎస్‌ఐ డి స్వామి, హెడ్‌కానిస్టేబుల్ బసీరోద్దీన్, కాని స్టేబుల్లు గజన్‌లాల్, ఎల్లయ్య, సాయిమహేష్, గోపి, డి సురేందర్, వెంకటేష్, కె శ్రీనివాస్, శ్రీనివాస్, పి రాజయ్య, సాయికృష్ణ, ప్రభాకర్, మనోహర్, జగన్, విజ్జగిరి, దేవరాజ్, జి రమేష్, సీహెచ్ శ్రీకాంత్, ఎస్ రమేష్, డి రాజేంద్రప్రసాద్, జి మల్లేశం, ఎం.మహేష్, ఎస్ మహిపాల్, డి దేవేందర్, ఎండీ మునీరోద్దీన్, ఈ శ్రీనివాస్, పి.రాజు, ఎన్ రామచంద్రం, ఎస్ శంకర్, ఎం.చందు, ఎస్ దేవేందర్‌రెడ్డి, పరమేశ్వర్, ఓదయ్య, చంద్రవౌళి, గంగారాం, కె.ప్రవీణ్, రాజునాయక్, పాపయ్య, రవీందర్, గోపి, అక్బర్ బాషా, వామన్, అశోక్, ఎంఎ రియాజ్, ఎస్‌డీ సాబోద్దీన్, ఎస్ దేవరాజు, చిలకమ్మ, హరిబాబు, వీరయ్య, అనిల్‌కుమార్, బాలస్వామి, తిరుపతి, సురేష్‌కుమార్ భిక్షపతి, ఎండీ ఫాజోద్దీన్, జి నాగమణిలను ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్, జడ్పీచైర్మన్ తుల ఉమ, ఎస్పీ విశ్వజిత్ కాంపాటి, జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌భాషా, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీవో పాండురంగ, మాజీ ఎమ్మెల్యే ఆర్ పాపారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ శంకరయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, మార్కెట్ కమిటీ చైర్మన్ జిందం చక్రపాణి, రేణ, నర్సింగరావు, జడ్పీటీసీ ఆగయ్య, నర్సయ్య, లక్ష్మారెడ్డి, లగిశెట్టి శ్రీనివాస్, పాల్గొన్నారు.

సహకార సంఘం సిబ్బందికి హెల్మెట్లు

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని సహకార సంఘ భవన ఆవరణలో మంగళవారం సిబ్బందికి హెల్మెట్లను అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ దరించాలన్నారు. హెల్మెట్ ఉన్నట్లయితే ప్రమాదాలు జరిగినా ప్రాణాలు కోల్పోయే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. సిబ్బంది రుణవసూళ్ళ కోసం నిరంతరం గ్రామాలకు వెలుతుంటారని అందువల్లనే హెల్మెట్లు అందించామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అయిలయ్య, జడ్పీటీసీ సిద్దం వేణు, డైరెక్టర్లు కృష్ణారెడ్డి, నర్సింహ్మారెడ్డి, గాదె కనుకయ్య, పోచయ్య, వసంత, నర్సయ్య, శంకరయ్య, కౌంసవ్వ, సీఈవో రవీందర్‌రెడ్డిలతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో హరితహారం

ఇల్లంతకుంట : పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో హరితహారం కార్యక్రమం చేపట్టారు. ఏఎస్ఐ సమ్మిరెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడం పైనే మానవుల మనుగడ ఆధారపడి ఉందన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ ఖాజా, సిబ్బంది సంపత్, సురేష్, వలీమహమ్మద్, రఘు పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన కేటీఆర్


నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న మంత్రి కేటీఆర్

తంగళ్లపల్లి: మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన టీఆర్ఎస్ యూత్ నాయకుడు కట్ట రవి రిసెప్షన్ వేడుకలకు మంత్రి కేటీఆర్ హాజరై ఆశీర్వదించారు. ఈ నెల 13 వతేదిన కట్ట రవి వివాహం జరగగా మంగళవారం జిల్లెల్లలో రిసెప్షన్ జరిగింది. మంత్రి కేటీఆర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి మండల యూత్ నాయకులతో కలిసి బహుమతి ప్రధానం చేశారు. అనంతరం కట్ట రవి ఇచ్చిన విందును స్వీకరించి తిరిగి హైదరాబాద్ వెళ్లారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు అభినందనీయం

ఇల్లంతకుంట: ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సహకాలు అందించడం అభినందనీయమని ఎంపీపీ అయిలయ్యాయాదవ్ పేర్కొన్నారు. పెద్దలింగాపూర్ పాఠశాలలో చదివే ఉత్తమ విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ గొల్లమల్లారెడ్డి తన తల్లి గుర్రాల మల్లమ్మ పేరుమీదుగా 14సంవత్సరాలుగా ప్రోత్సహకాలు అందిస్తున్నారు. పాఠశాల ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయిలయ్య మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మల్లయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, సర్పంచ్ మంజులకిషన్‌రెడ్డి, ఎంపీటీసీ నర్సయ్య, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ అనీల్‌కుమార్, ఉపసర్పంచ్ బిక్షపతి, మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి,హెచ్ఎం శ్రీనివాస్, ఎస్ఎమ్‌సీ సభ్యులు, వార్డుమెంబర్లు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞలో పాల్గొన్న అధికారులు

తంగళ్లపల్లి: స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని సారంపల్లిలో మండల కో ఆప్షన్ సభ్యులు హైమద్ క్రికెట్ పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. డీఆర్డీఏ కార్యాలయంలో డీఆర్వో శ్యాం ప్రసాద్‌లాల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. శ్యాంప్రసాద్‌లాల్, మదన్‌మోహన్, జూపల్లి శ్రీలత శ్రీనాథ్‌రావు, కొడూరి భాస్కర్‌గౌడ్, దడిగెల కమలాబాయి, అంకరారపు అనిత, పడిగెల మానస, బోయిని శ్రీనివాస్, పుసపెల్లి సరస్వతి స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేశారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ఇల్లంతకుంట : టీకాల ఆవశ్యకతపై విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు మంగళవారం బహుమతులను ప్రధానం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో వ్యాసరచనలో ఆనంద్, ధనలక్ష్మి, ద్వితీయ స్థానంలో చంద్రకిరణ్, తృతీయ స్థానంలో ప్రణిత, ఉపన్యాస పోటీలలో ప్రథమస్థానంలో శ్రీచందన, ద్వితీయస్థానంలో అశ్రిత, తృతీయస్థానంలో చందులు నిలిచారు. చిత్రలేఖనంలో ప్రథమస్థానంలో రఘు, ద్వితీయ స్థానంలో వెన్నెల, తృతీయస్థానంలో ఆకాష్‌లు నిలువగా ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అయిలయ్య, ఉపాధ్యక్షుడు మల్లయ్య, వైద్యులు లత, అవంతిక, సిబ్బంది పాల్గొన్నారు.

విమలక్క గొంతుతో షాక్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: హరితహారం ప్రాధాన్యతను మొక్కలు నాటాలని, చెట్లు నరకవద్దంటూ విద్యార్థుల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేదికగా సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో సంబరంగా నిర్వహించారు. మంగళవారం సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వివిధ పాఠశాలల విద్యార్థులు ఒక్కసారిగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య బాధ్యులు ప్రజాగాయకురాలు విమలక్క పాటపై నృత్యం చేయడంతో అందరూ ఒక్కసారిగా షాకయ్యారు. వృక్షాన్నిరా నేను వృక్షాన్నిరా అంటూ విమలక్క పాటపై విద్యార్థులు నృత్యం చేశారు. మంత్రి కేటీఆర్, వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబులు అందరిని చూసీ చిరునవ్వు నవ్వడం కొసమెరుపు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికే సబ్‌స్టేషన్‌లు

● విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు భూమిపూజ చేసిన మంత్రి కేటీఆర్

సిరిసిల్లరూరల్: సిరిసిల్లలో కరెంటు సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ సబ్‌స్టేషన్‌లు ఏర్పాటు చేస్తున్నామని పురపాలకశాఖ మంత్రి కె.తారక రామారావు అన్నారు. పట్టణంలోని జయప్రకాష్‌నగర్‌లో నూతనంగా 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రనిర్మాణ పనులను మంగళవారం మంత్రి కేటీఆర్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ పట్టణంలో అధికశాతం మరమగ్గాల పరిశ్రమలు ఉన్నందున విద్యుత్ అంతరాయంతోపాటూ లోవోల్టేజి సమస్యలు ఉత్పన్నమవుతుండడంతో దానిని పరిష్కరించాలనే లక్ష్యంతో సెస్, ట్రాన్స్‌కోల ఆధ్వర్యంలో కోటితో విద్యుత్‌సబ్‌స్టేషన్ మంజూరైందని, ఆరునెలల లోగా పనులు పూర్తయ్యి వినియోగంలోకి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జిందం చక్రపాణి, సెస్‌చైర్మన్ దోర్నాల లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, వైస్ చైర్మన్ తవుటు కనుకయ్య, సెస్ వైస్‌చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్, సెస్ ఎండి నాంపల్లిగుట్ట, కౌన్సిలర్లు రాపెల్లి లక్ష్మినారాయణ, దిడ్డిమాధవి, బింగి రాంబాబు, పత్తిపాక పద్మ, వనజ, సెస్‌డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

●మున్సిపల్ కౌన్సిల్‌పై అసంతృప్తి ఉంది..

సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్‌పై అసంతృప్తి ఉంది. పట్టణాభివృద్ధికి కోట్లాదిరూపాయలు మంజూరు చేస్తున్నా కౌన్సిలర్లు అభివృద్ధి పనులను పట్టించుకోవడంలేదని మంత్రి కేటీఆర్ అసహనం వ్యక్తం చేశారు. జయప్రకాష్‌నగర్‌లో విద్యుత్‌సబ్‌స్టేషన్ భూమిపూజ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి కేటీఆర్‌ను కలిసేందుకు మున్సిపల్ కౌన్సిలర్లు తరలివచ్చారు. కౌన్సిలర్లు కలిసేందుకు యత్నించగా నాకు మున్సిపల్ కౌన్సిల్ అంటే అసంతృప్తి ఉందని నేను రాష్ట్రపురపాలక శాఖమంత్రిగా పనిచేస్తున్నా నా నియోజకవర్గకేంద్రంలో మున్సిపల్ పరిధిలో అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రతిరోజు పట్టణంలోని ప్రతి వార్డునుంచి నా వాట్సాప్‌కు అభివృద్ధిలేదంటూ ఫొటోలు పంపిస్తున్నారని వాటికి నేను తిరిగి సమాధానాలు చెప్పలేకపోతున్నా. సిరిసిల్ల పట్టణాభివృద్ధికి కోట్లాదిరూపాయలను మంజూరు చేశాను. వాటిల్లో అభివృద్ధిపనులు ఎక్కడిక్కడే నిలిచిపోయాయి. కౌన్సిలర్లు ఆ పనులపై దృష్టిసారించడంలేదన్నారు. దీనిపై మున్సిపల్ చైర్‌పర్సన్ కూడా పట్టణాభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వార్డులలో కౌన్సిలర్లు చేసిన అభివృద్ధిని చెప్పుకోవాలని దీనిని దృష్టిలో పెట్టుకొని వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతోపాటూ అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అనంతరం అందరు కౌన్సిలర్లతో కలిసి మంత్రి కేటీఆర్ ఫొటోలు దిగారు. వచ్చిన నాయకులు, యువకులు సెల్ఫీ ఫొటోలు తీసుకునేందుకు ముందుకురాగా అందరితో కలిసి సెల్ఫీలు తానే స్వయంగా తీసి అందించా రు.


సబ్ స్టేషన్ పనులు ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్

● తేజాశ్రీని అన్ని విధాలా ఆదుకుంటాం..

ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక భర్త రమేశ్ ఇటీవల ఆత్మహత్య చేసుకోవడంతో ఇంటికి పెద్ద దిక్కు లేకుండా పోవడంతో తేజాశ్రీ తన ఇద్దరు చిన్న పిల్లలతో ఒంటరిగా జీవిస్తుందని ఆమెను అన్ని విధాలా ఆదుకునేందుకు కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన రమేశ్-తేజాశ్రీ దంపతులు పట్టణంలోని సుందరయ్యనగర్‌లో అద్దెకు ఉంటూ జీవిస్తున్నారు. మూడు నెలలక్రితం రమేశ్ ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక కొత్తచెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవడంతో తేజాశ్రీ తన ఇద్దరు పిల్లలతో వీధినపడింది. మంత్రిని కలిసి గోడువెల్లబోసుకోవడంతో చలించిన మంత్రి వెంటనే జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్‌తో మాట్లాడారు. ధర్మారం గ్రామంలో తేజాశ్రీకి మూడెకరాల భూమి ఇవ్వడంతో పాటూ వితంతు పింఛన్ అందించి సుందరయ్యనగర్‌లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టును అందించి, ఇద్దరు పిల్లలను హాస్టళ్లలో చేర్పించాలని సూచించారు.

'విద్యార్థుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకపోతా'

● సమస్యలు అడిగి తెలుసుకున్న జడ్పీటీసీ

ఇల్లంతకుంట : మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకపోతానని జడ్పీటీసీ సిద్దం వేణు పేర్కొన్నారు. బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థిణీల సమస్యలు మంగళవారం అడిగి తెలుసుకున్నారు. తమకు వసతులు పూర్తిగా లేవని, హాస్టల్‌లో ఉండటం ఇబ్బందికరంగా ఉందని విద్యార్థిణీలు జడ్పీటీసీ దృష్టికి తీసుకవచ్చారు. అద్దె భవనం కావడం వల్ల కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దృష్టికి తీసుకపోయి పరిష్కరిస్తానన్నారు. విద్యార్థిణీలు ఆందోళనకు గురికావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ గుండ సరోజనముత్తయ్య, టీఆర్ఎస్ అధ్యక్షుడు గొడుగు తిరుపతి, సర్పంచ్ మామిడి సంజీవ్, ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, ఉపసర్పంచ్ కూనబోయిన బాలరాజు, మల్లెంకి శ్రీనివాస్ ఉన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న జడ్పీటీసీ

జిల్లా ఉద్యమకారులకు ఘన సన్మానం


కౌన్సిలర్ లతను సన్మానిస్తున్న నాయకులు

సిరిసిల్ల టౌన్ : జిల్లా సాధనలో ముందుండి పోరాడిన ఉద్యమ కారులను, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కులసంఘాల నా యకులను ఘనంగా సన్మానించారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం మార్కెండేయ దేవాలయం ఆవరణలో జిల్లా సాధన కోసం ఆమరణ నిరాహారదీక్షను చేపట్టిన మాజీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గాజుల బాలయ్య, టీడీపీ నాయకుడు రిక్కమల్లే మనోజ్‌ల ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సాధన కో ం ఉద్యమించిన ఉద్యమకారులతో పాటు కౌన్సిలర్లను, కాంగ్రెస్, బీ జేపీ, టీడీపీ, సీపీఐ, సీపీఎం, వైఎస్‌ఆర్‌సీపీ, బీఎస్‌పీ, న్యాయవా దులకు, అంబేద్కర్ సంఘం, వివిధ కుల సంఘాల నాయకకులను పూల దండలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గాజుల బాలయ్య మాట్లాడుతూ ఉద్యమం ద్వారా తెలంగాణను సాధించుకున్నట్లే మరో ఉద్యమంతో రాజన్న సిరిసిల్ల జిల్లాను సాధించుకున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వెల్మల స్వరూప, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడెపు రవీందర్, వైఎస్‌ఆర్‌సీపీ జి ల్లా అధ్యక్షుడు చొక్కాల రాము, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంగీ తం శ్రీనివాస్, సీపీఐ పట్టణ కార్యదర్శి యెలిగేటి రాజశేఖర్, రాజన్న సిరిసిల్ల జిల్ల పరిరక్షణ సమితి కన్వీనర్ బుస్స వేణు, కార్యదర్శి జలగం ప్రవీన్, బైరవేని రాము, టీజేఏసీ జిల్లా కన్వీనర్ బియ్యాంకర్ శ్రీనివాస్, నాయకులు రాగుల రాములు, జక్కుల యాదగిరి, కుసుమ విష్ణుప్రసాద్, రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా వేడుకలు

సిరిసిల్ల టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలతో పాటు వివిధ పార్టీ కార్యాలయాలలో మంగళవారం కన్నుల పండువగా 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరు పుకున్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు సిద్ధార్థ, విజ్ఞాన్, తక్షశీల, విజ్ఞానవర్ధిని, రావూస్ స్కూల్, రెయిన్‌బో, సెలిస్టియల్, శ్రీ శబరి, మహాత్మ గ్రామర్, శ్రీ సరస్వతి, శ్రీ సిద్ధార్థ విద్యానిలయం, కాకతీయ, సూర్యాస్ రేడియంట్, శ్రీ కృష్ణవేణి, శ్రీ విద్యానికేతన్, కృష్ణవేణి, బడ్స్ అండ్ ఫ్లవర్స్, వివేకానంద, వివేకవర్ధిని పాఠశాలల్లో కరస్పాండెంట్లు త్రివర్ణ పతాకాలను ఎగరవేశారు. పట్టణంలోని కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, వైఎస్‌ఆర్‌సీపీ, సీపీఐ, సీపీఎం పార్టీ కార్యాలయాలు, బీసీ సంక్షేమ సంఘం, చేనేత వస్త్ర వ్యాపార సంఘం, పౌర సంక్షేమ సంఘం, వివిధ కులాల సంఘాల భవనాల ముందు జాతీయ జెండాలను ఎగరవేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడెపు రవీందర్, పట్టణ అధ్యక్షుడు గౌడ వాసు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు అన్నమనేని నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్, వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల నిర్వహణ

ఇల్లంతకుంట: సోమారంపేట గ్రామంలో మంగళవారం కబడ్డీ పోటీలు జరిగాయి. గ్రామానికి చెందిన తడకపెల్లి లచ్చయ్య తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పోటీలు నిర్వహించగా పలుజట్లు పోటీపడ్డాయి. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కందారం వెంకటాచారి, గ్రామీణ వైద్యుడు దుద్దెడ రాజుగౌడ్‌ల గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆటోయూనియన్ అధ్యక్షుడిగా రాము

తంగళ్లపల్లి: మంగళవారం జిల్లెల్ల ఆటోయూనియన్ అధ్యక్షుడిగా భైరినేని రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా చింతల నర్సింహులు, కోశాధికారిగా కనకరాజులతో పాటు కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.

తట్టు, రూబెల్లా టీకాపై అవగాహన సదస్సు

రుద్రంగి : రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తట్టు, రూబెల్లా టీకాపై విద్యార్థులకు అవగాహన సదస్సు మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 320 లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ తీపిరెడ్డి వెంకటిరెడ్డి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎర్రం గంగనర్సయ్య మాట్లాడుతూ తట్టు, రూబెల్లా నివారణ కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల చిన్నారులకు టీకాను వేయించాలన్నారు. తీగల శశిధర్, కోటగిరి శ్రీనివాస్, పడాల సురేశ్, పడాల రాజేశం, చెట్‌పల్లి సత్యం, పాఠశాల ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా జెండా పండుగ


ఆలయ ఆవరణలో జాతీయ పతాకం ఎగురవేస్తున్న ఈవో రాజేశ్వర్


ఆలయ ఆవరణలో నాయకుల జెండా ఆవిష్కరణ


కోనరావుపేట ఎంపీడీఓ కార్యాలయంలో


అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో జెండావిష్కరణ

● వేములవాడలో

వేములవాడ : స్వాతంత్ర్య దిన వేడుకలు మంగళవారం వేములవాడ పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. పంద్రాగస్టు సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, కులసంఘాల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు, వివిధ పార్టీల నాయకులు ఈ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొని, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన జాతి నాయకులకు నివాళులర్పించారు. జాతీయ నాయకుల వేషధారణతో దేశభక్తి గేయాలు ఆలపిస్తూ, నృత్యాలు చేస్తూ విద్యార్థులు ఊరేగింపు నిర్వహించారు. నగర పంచాయతీ కార్యాలయంలో చైర్‌పర్సన్ నామాల ఉమ, శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో ఆలయ ఈఓ దూస రాజేశ్వర్, మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి కన్యయ్యలాల్, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ చిట్టిబాబు, పట్టణ సెస్ కార్యాలయంలో పట్టణ డైరెక్టర్ రామతీర్థపు రాజు, రూరల్ కార్యాలయంలో రూరల్ డైరెక్టర్ జడల శ్రీనివాస్, బీజేపీ కార్యాలయం ఆవరణలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, తెలంగాణ చౌక్‌లో టీఆర్ఎస్ నేత ఎర్రం మహేశ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, టీడీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ముంజ ఉమేందర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇంతియాజుద్దీన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సత్యవర్థన్‌రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ రేగులపాటి మహేశ్ రావు, ప్రెస్ క్లబ్ ఆవరణలో అధ్యక్షుడు బూర రమేశ్ తదితరులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ కమిషనర్ శ్రీహరి, ఎంపిపి రంగు వెంకటేశ్‌గౌడ్, జడ్పీటీసీ గుడిసె శ్రీకాంత్, ఆలయ మాజీ చైర్మన్ ఆది శ్రీనివాస్, నగరపంచాయతీ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, యువకులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

● వేములవాడ మండలంలో..

వేములవాడ టౌన్ : మండల కేంద్రంలోని రూరల్, అర్బన్ తహసీల్దార్ కార్యాలయాల్లో మునీందర్, నక్క శ్రీనివాస్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రంగు వెంకటేశ్, మార్కెట్ కమిటీ లో చైర్‌పర్సన్ ఎర్రం శ్రీలత మహేష్, వేములవాడ, నాంపెల్లి సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్‌లు ఏనుగు తిరుపతి రెడ్డి, నీలం శ్రీనివాస్‌లు, ఎంఈవో, భవిత కార్యాలయం, సెస్ రూరల్ కార్యాలయంలో డైరెక్టర్ జడల శ్రీనివస్, వ్యవసాయ కార్యాలయం, పశువైద్యశాలలో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.గ్రామాల్లో ఆయా సర్పంచ్‌లు జెండాను ఆవిష్కరించారు. కాగా అన్ని కుల సంఘాల్లో జెండాను ఆవిష్కరించారు. వట్టెంల గ్రామంలో ఉపసర్పంచ్ యామ తిరుపతి ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అల్లం ఆరోగ్యమ్మ, ముడికె చంద్రశేఖర్, పిట్టల వెంకటేశ్ కుమార్, పిల్లి రణుక కనుకయ్య, పెద్ది నవీన్, మ్యాకల రవి, బుర్ర మురళి, చిలువేరి మల్లేశం, దుర్గం విజయ పర్శరాములు, మ్యాకల శ్రీనివాస్, గుడిసె విష్ణుతోపాటు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నీలం శేఖర్, జడల చిన్న శ్రీనివాస్, కాశ శ్రీనివాస్, కూరగాయల శేఖర్, వేములవాడ శ్రీనివాస్, సల్మాన్ రెడ్డి, నగునూరి రాజేశ్వర్, జడల నర్సయ్య, జడల అనిల్, కోరె రవి, బూముల బీరయ్య, మల్లయ్య, పాల్గొన్నారు.


చందుర్తిలో



రుద్రంగిలో

● కోనరావుపేటలో

కోనరావుపేట : కోనరావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సంకినేని లక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సదానందం, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రమేశ్, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ దేవరకొండ తిరుపతి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ దూస రఘుపతితో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, విద్యాసంస్థల్లో హెచ్ఎంలు యువత ముప్పన్నెల జెండా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

● చందుర్తిలో..

చందుర్తి : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజగోపాల్‌రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తిప్పని శ్రీనివాస్, పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్ ఎమ్‌డి ఖాజామొహినొద్దీన్, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ అల్లాడి రమేశ్, మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ సత్యనారాయణ, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ దుర్గరాజు, సింగిల్‌విండోలో చైర్మన్ అంచ రాంరెడ్డి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అబ్దుల్ ముకీద్, జడ్పీహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయుడు తిరుపతి, ప్రైమరీ స్కూల్‌లో హెచ్ఎం లక్ష్మీనారాయణ, గ్రామ పంచాయతీలో సర్పంచ్ గొట్టె ప్రభాకర్, ఐకేపీలో ఏపీఎం రజిత, ఎస్సీ హాస్టల్‌లో వసతిగృహ సంక్షేమ అధికారి రవీంద్రాచారి, టీఆర్ఎస్ జెండా గద్దె వద్ద మండల అధ్యక్షుడు మల్లిక్, బీజేపీ జెండా గద్దె వద్ద మండల అధ్యక్షుడు పర్శరాములు, కాంగ్రెస్, టీడీపీ గద్దెల వద్ద నాయకులు మధు, వెంకటి జెండాలను ఆవిష్కరించారు. ఎంపీడీఓ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, జిల్లా బీజేపీ కార్యదర్శి మార్త సత్తయ్య, నాయకులు పొన్నాల శ్రీనివాసరావు, లింగాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

●రుద్రంగిలో..

రుద్రంగి : రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల గ్రామంలో కూడా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేశ్‌బాబు, మార్కెట్ యార్డులో ఏఎంసీ చైర్మన్ దప్పుల అశోక్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బైరి గంగరాజు, మానాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో పీసరి తుకారాం, ప్రధాన కూడలి అయిన ఇందిరాచౌక్ లో 9వ వార్డు సభ్యుడు మంచె రాజేశం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు అశోక్, కేజీబీవీ లో ఎస్ఓ వనిత, కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు జాతీయ పతాకాలను ఎగురవేశారు. జడ్పీటీసీ అంబాటి గంగాధర్, ఏఎంసీ వైస్ చైర్మన్ గట్ల మీనయ్య, ఉపసర్పంచ్ కర్నవత్తుల లావణ్య దేవేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్ పాల్గొన్నారు.

●బోయినపల్లిలో

బోయినపల్లి : మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీపీ సత్తినేని మాధవ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దార ప్రసాద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సురేందర్‌రెడ్డి, ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ఇన్‌చార్జి ఎంఈఓ సుధాకర్, వెలుగు కార్యాలయం ఎదుట ఏపీఎం నర్సయ్య జెండాలను ఎగురవేశారు. బోయినపల్లిలో మండల బీజేపీ అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంబ లక్ష్మీరాజం, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏనుగుల కనకయ్య జెండాలను ఎగురవేశారు.


బోయినపల్లి మండల పరిషత్ కార్యాలయంలో

రాజన్న సేవలో రెవెన్యూ డిప్యూటీ సెక్రెటరీ


డిప్యూటీ సెక్రెటరీ రమేశ్‌కు శ్రీస్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఈవో రాజేశ్వర్

వేములవాడ : రాష్ట్ర ప్రభుత్వ డిప్యూటీ సెక్రెటరీ (రెవెన్యూ విభాగం) కె.రమేశ్ వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి సేవలో తరించారు. కుటుంబ సమేతంగా ఆయన కోడెమొక్కు చెల్లించుకొని శ్రీస్వామివారిని దర్శించుకుని అభిషేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించగా, ఆలయ ఈవో దూస రాజేశ్వర్ శ్రీస్వామివారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ప్రముఖ సినీ నటుడు ఏదిరె లక్ష్మీనారాయణ కుటుంబ సమేతంగా శ్రీస్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించి శ్రీస్వామివారి ప్రసాదం అందజేశారు.

ఛాత్రోపాధ్యాయులు క్రమశిక్షణతో ముందుకు సాగాలి

బోయినపల్లి : ఛాత్రోపాధ్యాయులు క్రమశిక్షణతో మెదులుతూ భావిపౌరులను తయారు చేయడంలో ముందుండాలని బోయినపల్లి మండల వెంకట్రావుపల్లి గ్రామ రూసో కళాశాలల కరస్పాండెంట్ పి.దేవేందర్‌రావు అన్నారు. మంగళవారం రూసో కళాశాలలో స్వాతంత్ర్య దిన వేడుకలు నిర్వహించిన అనంతరం డీఈడీ మొదటి సంవత్సరం ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన ఛాత్రోపాధ్యాయులకు మెమెంటోలను అందజేశారు. కళాశాలలో విద్యార్థులకు ఉచిత వైఫై సేవల సదుపాయాన్ని ప్రారంభించారు. కరస్పాండెంట్ దేవేందర్‌రావు, ప్రిన్సిపాళ్ల పి.దేవేందర్, సమీవుల్లా,


ఛాత్రోపాధ్యాయురాలికి మెమెంటో అందజేస్తున్న కరస్పాండెంట్

అధ్యాపకులు రాజుకుమార్, వెంకటేశం, వెంకట్రాజం, బాలయ్య, ఏటల నవీన్‌రావు, సత్యం, రజనీకాంత్, శ్రీనివాస్, శ్రీకాంత్, ఆంజనేయప్రసాద్, శారద, విజయ, మస్రత్ పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

కోనరావుపేట : విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే మంచి భవిష్యత్ ఉంటుందని ఎంపీపీ సంకినేని లక్ష్మి, జడ్పీటీసీ పల్లం అన్నపూర్ణ అన్నారు. మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐలు పల్లం కార్తీక్, కిరీటిలు ప్రభుత్వ పాఠశాలకు కుర్చీలు, కంప్యూటర్, ఫ్యాన్లు అందజేయగా నాలుక అనిల్ తన తండ్రి నర్సయ్య చేతుల మీదుగా మంచినీటి సౌకర్యం కోసం రూ. 20 వేలను ప్రభుత్వ పాఠశాలకు అందజేశారు. ఎంపీపీ, జడ్పీటీసీ పాల్గొని మాట్లాడారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు చేయూత నందించడం అభినందనీయమన్నారు. సర్పంచ్ ఎనగందుల వెంకన్న, టీఆర్ఎస్‌వై అధ్యక్షుడు మంతెన సంతోశ్, హెచ్ఎం కనకయ్య, ఎస్ఎంసీ చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.

సేవాదృక్పథంతో ముందుకు సాగాలి

చందుర్తి : సేవాదృక్పథంతో ప్రతిఒక్కరు ముందుకు సాగాలని ఎంపీపీ తిప్పని శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సీడ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వంద డెస్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డెస్కులను పంపిణీ చేసినందుకు సీడ్స్ ఆర్గనైజేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాజగోపాల్‌రావు, సర్పంచ్ గొట్టె ప్రభాకర్, పెంటయ్యపొన్నాల శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు తిరుపతి, సీడ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు దీకొండ అమూల్య, అపూర్వరెడ్డి, సంస్కృతి, నవనీత్ గౌరిశెట్టి, ధీరజ్‌రెడ్డి, తేజ దనాల, కార్తీక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


డెస్కులను అందజేస్తున్న సభ్యులు

దాతలకు పాఠశాలలో సన్మానం

ముస్తాబాద్ : ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు పలు రకాలుగా సేవలు అందిస్తున్న విశ్రాంత ఉద్యోగి కనమేని బాల్‌రెడ్డి, ఆయన తనయుడు విండో ఛైర్మన్ కనమేని చక్రధర్‌రెడ్డిలను స్వాతంత్ర్య వేడుకల్లో ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, జడ్పీటీసీ శరత్‌రావు, జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండీ సర్వర్ పాషా, ఏఎంసీ ఛైర్మన్ బత్తుల అంజయ్య, సర్పంచ్ నల్ల నర్సయ్య, హెచ్‌ఎం విఠల్‌నాయక్ ఎంపీటీసీ గజ్జెల రాజు తదితరులు పాల్గొన్నారు.

మువ్వన్నెల రెపరెపలు

- జాతీయ పతాకాలను ఆవిష్కరించిన కలెక్టర్ కృష్ణ భాస్కర్, ఎస్పీ విశ్వజిత్


జెండా ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్


జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ విశ్వజిత్ కాంపాటి


జెండాను ఆవిష్కరిస్తున్న ఛైర్‌పర్సన్ పావని


జెండాను ఆవిష్కరిస్తున్న రావూస్ కరస్పాండెంట్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. మంగళవారం జిల్లా కలెక్టరేట్, క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ కృష్ణభాస్కర్, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ విశ్వజిత్ కాంపాటి, స బ్ కోర్టులో సబ్ జడ్జి శ్రీనివాస్, డీఆర్‌డీవో కార్యాలయంలో డీఆర్వోశ్యాంప్రసాద్‌లాల్, రెవెన్యూ డివిజన ల్ కార్యాలయంలో ఆర్డీవో పాండురంగలు, పతాకావిష్కరణ చేశారు. సిరిసిల్ల పోలీస్ సబ్‌డివిజనల్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ డీఎస్పీ సుధాకర్, పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాసరావు, సిరిసిల్ల మున్సిపల్ కార్యాల యం, గాంధీచౌక్‌లో ఛైర్‌పర్సన్ సామల పావని, వి విధ ప్రభుత్వ కార్యాలయాల్లో జిల్లా అధికారులు పాఠశాలల్లో ఆయా కరస్పాండెంట్లు జెండాలను ఆవిష్కరించారు.

కలెక్టర్ ఎట్ హోం

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ క్యాంపు ఆఫీసులో మంగళవారం రాత్రి నిర్వ హించిన ఎట్‌హోం కార్యక్రమంలో జిల్లా ఉద్యోగు లందరు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కలెక్టర్ కృష్ణభాస్కర్ పాట పాడి ఉత్సహ పరచగా వివిధ శా ఖల అధికారులు సాంస్కృతిక వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటి, జా యింట్ కలెక్టర్ యాస్మిన్‌భాషా, డీఆర్వో శ్యాంప్రసాద్ లాల్, ఆర్డీవో పాండురంగ, డీసీవో పద్మ, సంక్షేమ అధికారి సరస్వతి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పావని, వైస్ ఛైర్మన్ తవుటు కనకయ్య, గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ అకునూరి శంకరయ్య, సెస్ మాజీ వైస్ ఛైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముస్తాబాద్‌లో..

మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పంద్రాగస్టు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేశ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్, తెలంగాణా తల్లి విగ్రహం ఎదుట జడ్పీటీసీ శరత్‌రావు, సెస్ కార్యాలయంలో విజయరామారావు, ఎఎంసీ కార్యాలయంలో ఛైర్మన్ బత్తుల అంజయ్య, విండో కార్యాలయంలో చక్రధర్‌రెడ్డి, బాపురావు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో , గ్రామపంచాయతీల్లో, పలు కులసంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జెండావిష్కరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నవజ్యోతి, మహర్షి, ఆక్స్‌ఫర్డ్, రాఘవేంద్ర, కేజీవిబి, రెషిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో జెండావిష్కరణ వేడకలను ఘనంగా నిర్వహించారు. క్రీడలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జడ్పీకోఅప్షన్ మెంబర్ ఎండీ సర్వర్‌పాషా, మండల కోఅప్షన్ మెంబర్ అన్వర్‌పాషా, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంటలో..

మండలంలోని వివిధగ్రామాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు జాతీయ పతాకాలను ఎగురవేశారు. మండలపరిషత్ కార్యాలయంలో అయిలయ్య, తహసీల్దార్ కార్యాలయంలో శ్రీనివాస్, మార్కెట్‌కమిటీ కార్యలయంలో సరోజనముత్తయ్య, సెస్‌కార్యాలయంలో రమణారెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సమ్మిరెడ్డి, సహకారసంఘంలో భూంపెల్లి రాఘవరెడ్డి, గ్రామపంచాయితీలో సంజీవ్‌లు పతాకాలను ఆవిష్కరించారు. ఆసుపత్రిలో డాక్టర్ లత, ఎంఈవో కార్యాలయంలో బన్నాజీ,ఏవో కార్యాలయంలో ఉమాపతి, పశువైద్యశాలలో శ్రీకాంత్‌రెడ్డి, కస్తూరిభా పాఠశాలలో శిరీష, ఆదర్శపాఠశాలలో మధూకర్, ప్రభుత్వ పాఠశాలలో ప్రభారాణి జెండా ఆవిష్కరించారు.

టీఆర్ఎస్ కార్యాలయంలో గొడుగు తిరుపతి, కాంగ్రెస్ కార్యాలయంలో ముక్కీస కేశవరెడ్డి, టీడీపీ కార్యాలయంలో లక్ష్మారెడ్డి, బీజేపి కార్యాలయంలో మ్యాకల మల్లేశంలతో పాటు వివిధ కులసంఘాలు, ఆటోయూనియన్ కార్యాలయాల్లో అధ్యక్షులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో సంధ్యారాణి, ఉపాధ్యక్షుడు దొంతి మల్లయ్య, ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు సాదుల్, మీసరగండ్ల అనీల్‌కుమార్‌లతో పాటు వివిద గ్రామాల ప్రజాప్రతనిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లిలో..

స్వాతంత్ర వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, యువజ న సంఘల వద్ద జెండాలను అవిష్కరించగా ఆయా గ్రామ పంచాయతీ కార్యలయాల వద్ద సర్పంచ్‌లు జెండాలను ఎగరవేశారు. తాడూరు పోలీస్ బెటాలియన్‌లో జిల్లా ఏస్పీ విశ్వజిత్ కాంపాటి జెండా ఎగురవేసి పోలీసు వందనాన్ని స్వీకరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏంపీపీ జూపల్లి శ్రీలతశ్రీనాథ్‌రావు జెండాను అవిష్కరించగా, ఎంపీ డీవో మదన్‌మోహన్, ఈవోపీఆర్డీ రవీందర్, మండల పరిషత్ ఉపాధ్యాక్షులు కొడూరి భాస్కర్‌గౌడ్, పుర్మాణి లింగారెడ్డి, బోయిని శ్రీనివాస్, అంకారపు అనిత రవీందర్, పడిగెల మానస రాజు, పుసపెల్లి సరస్వతిలు పాల్గొన్నారు. జిల్లా పంచాయతీ రాజ్ కార్యాలయం అవరణలో డీపీవో వేముల శేఖర్ జెండాను ఎగురవేశారు. డీఆర్‌డీఏ కార్యాలయం వద్ద డీఆర్‌డీవో శ్యాం ప్రసాద్‌లాల్ , తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఆంజన్న జెండాను అవిష్కరించగా ఆర్ఐ భిక్షపతి, సంతోష్ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం పై సర్పంచ్ కోడి సునీత అంతయ్య జెండాను ఎగుర వేశారు. గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జెండాలను అవిష్కరించారు. టీడీపీ అధ్వర్యంలో మచ్చ ఆంజనేయులు జెండాను అవిష్కరించగా అధ్యక్షులు కాడారి రాంరెడ్డి నాయకులు పాల్గొనగా, ప్రభుత్వ, ప్రైవెట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాలను ఎగుర వేశారు. పీహెచ్‌సీల్లో వైద్యులు, కుల సంఘాలు, యువజన సంఘాలు, కార్మిక సంఘాల అధ్వర్యంలో జెండాలను ఎగుర వేశారు.

సిరిసిల్ల రూరల్‌లో.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సిరిసిల్ల మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరిగాయి. పెద్దూర్ సింగిల్‌విండోలో ఛైర్మన్ ఉలిసె తిరుపతి, సిరిసిల్ల సింగిల్‌విండోలో ఛైర్మన్ సత్యానారాయణరెడ్డి, సర్ధాపూర్‌లో సర్పంచ్ అగ్గి రాములు, పెద్దూర్‌లో సర్పంచ్ లక్ష్మి, చిన్నబోనాలలో సర్పంచ్ లావణ్య, బోనాలలో సర్పంచ్ కవిత, ముష్టిపల్లిలో సర్పంచ్ బాలాగౌడ్, చంద్రంపేటలో సర్పంచ్ పులి శ్రీనివాస్, రగుడులో సర్పంచ్ గంగయ్య, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ జెండాలను ఎగురవేశారు.

గంభీరావుపేటలో...

మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మంగళవారం ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలను ప్రజలు జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కమ్మరీ గంగసాయవ్వ, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జడ్పీటీసీ మల్లుగారి పద్మ, మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఛైర్మెన్ సుతారి సంపూర్ణ, సెస్ కార్యాలయం వద్ద డైరెక్టర్ దేవేందర్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అదృక్షుడు ఎగదండి స్వామి, గౌడ సంఘంలో అధ్యక్షుడు జెండాలను ఎగుర వేశారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, పాఠశాలల్లో, కుల సంఘాల్లో, యువజన సంఘాల ఆద్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, నాయకులు కమ్మరీ రాజారాం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కొమిరిశెట్టి లక్ష్మన్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గోగు లింగమ్‌యాదవ్, ఉప సర్పంచ్ బాలయ్య, ఎంపీటీసీలు వనం సావిత్రి, హమీద్, కమలాకర్‌రెడ్డి, కో ఆప్షన్ మహబూబ్‌అలీ, గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేటలో

మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎలుసాని సుజాత, పోలీస్‌స్టేషన్లో సీఐ విజయ్‌కుమార్, ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ నేవూరి మమత వెంకట్‌రెడ్డి, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి,ఎంఆర్‌సీలో ఎంఈవో రాజయ్య, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లోనూ మువ్వన్నెల జెండాను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మార్కెట్ కమిటీవద్ద ఛైర్మన్ అందె సుభాష్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ తోట ఆగయ్య, ఎంపీపీ ఎలుసాని సుజాత, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


ముస్తాబాద్ సెస్ కార్యాలయంలో ..


ఇల్లంతకుంటలో పతాకావిష్కరణ


తంగళ్లపల్లిలో ఎంపీపీ జెండావందనం


ఎట్‌హోంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ


పాల్గొన్న కలెక్టర్ దంపతులు

బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

గంగాధర: గంగాధర మండలం వెంకటాయపల్లి గ్రామ సమీపంలో సోమవారం రాత్రి నిజామాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తు తెలియని 40 ఏళ్ల వయస్సు గల వ్యక్తి మరణించాడని ఎస్సై స్వరూప్ రాజ్ చెప్పారు. ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి నడిచి వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడని ఎస్సై తెలిపారు. మరణించిన వ్యక్తి గడ్డం పెంచుకుని బక్కగా ఉన్నట్టు ఎస్సై వివరించారు. కేసు నమోదు చేసుకుని శవాన్ని జగిత్యాల మార్చిలో భద్రపరిచినట్టు, మృతదేహాన్ని గుర్తించిన వ్యక్తులు గంగాధర ఠాణాలో సంప్రదించాలని ఆయన సూచించారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

పెద్దపల్లిటౌన్: మంథని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద మంగళవారం తెల్లవారుజామున రైలు కింద పడి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మండలంలోని బంధంపల్లికి చెందిన చొప్పరి రమేష్ (30) కుటుంబకలహాలతో గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే జీఆర్పీ దివాకర్‌రావు తెలిపారు. భార్య రజిత ఉపాధిహామి పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తుంది. రమేష్ కొంత కాలం కూలి నాలి పని చేసి ప్రస్తుతం ఖాళీగా ఉన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనున్నట్లు దివాకర్‌రావు తెలిపారు.

వెలిచాల వద్ద రోడ్డు ప్రమాదం

- ఒకరి మృతి
- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

రామడుగు: రామడుగు మండలం వెలిచాల శివారులో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మొదుంపల్లి చంద్రయ్య దుర్మరణం చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ నరేష్‌రెడ్డి కథనం ప్రకారం రామడుగు వెలిచాల గ్రామానికి చెందిన మొదుంపల్లి చంద్రయ్య (52), మోదంపల్లి శంకర్ (35) కరీంనగర్‌లో కూలీ పనులు ముగించుకొని రాత్రి ఇంటికి బైక్ (కోత్తబండి)పై వస్తున్నారు. కరీంనగర్‌కు చెందిన కోల మహేష్ (30) కారు (నెం ఏపీ 36 డీవీ, 0912)తో వెలిచాలనుంచి కరీంనగర్ వెళ్తూ గ్రామ శివారులో బైక్‌ను, రోడ్డుపై నడుచుకుంటు వెళుతున్న వెలిచాలకు చెందిన ఉప్పు సుధాకర్ (35)ను ఢీ కొట్టాడు. దీంతో బైక్‌పై ఉన్న శంకర్, చంద్రయ్యతోపాటు ఉప్పు సుధాకర్ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చంద్రయ్య మృతి చెందాడు. మృతుడి భార్య భూదమ్మ ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చెస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కృష్ణాష్టమి వేడుకల్లో అపశ్రుతి

- విద్యుదాఘాతంతో యువకుడికి గాయాలు

జగిత్యాల టౌన్: జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. మంగళవారం పట్టణంలోని నటరాజ్ థియేటర్ ఎదుట శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నారు. వేడుకల్లో కామెంటర్‌గా వ్యవహరిస్తున్న పట్టణానికి చెందిన ఆరుముళ్ల శ్రీనివాస్ (35)కు ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచనల మేరకు కరీంనగర్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు.

దాబా, బెల్టుషాపులపై పోలీసుల దాడులు

సుల్తానాబాద్: మండలంలోని కాట్నపల్లిలో రాజీవ్‌రహదారి పక్కనే వున్న దాబాలో అక్రమంగా మద్యం సిట్టింగ్‌లు నిర్వహిస్తుండటంతో మంగళవారం పోలీసులు దాడులు చేశారు. దాబాలో మద్యం నిల్వలు దొరికాయి. మద్యం తాగుతున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాట్నపల్లి గ్రామంలో ఒక బెల్టుషాపు నిర్వహిస్తున్న ఇంటిలో కూడా పోలీసులు దాడులు చేసి నిర్వాహకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ముత్తారం సర్పంచ్‌పై ఎలుగుబంట్ల దాడి

శంకరపట్నం: మండలంలోని ముత్తారం గ్రామ సర్పంచ్ పంజాల రాజయ్యగౌడ్‌పై మంగళవారం రాత్రి ఏడు గంటలకు రెండు ఎలుగుబంట్లు దాడికి యత్నించాయి. రాజయ్యగౌడ్ ముత్తారం గ్రామం నుంచి కేశవపట్నంకు ద్విచక్రవాహనంపై వస్తుండగా మక్తా గ్రామ సమీపంలోని రెండు గుట్టల మధ్యలో ఈ ఎలుగుబంట్లు సంచరిస్తున్నాయి. ఈ క్రమంలోనే రాజయ్య ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఆకస్మాతుగా ఎలుగుబంట్లు తారసపడి దాడికి యత్నించాయి. దీంతో సర్పంచ్ కంగుతిని ద్విచక్రవాహనాన్ని నెమ్మది చేస్తూ కేకలు వేశాడు. దీంతో ఎలుగుబంట్లు సమీపంలోని గుట్టలోకి పారిపోయాయి. సర్పంచ్ రాజయ్య ఎలుగుబంట్ల ప్రమాదం నుంచి తప్పించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన 'ఆంధ్రజ్యోతి'తో తెలిపారు.

విద్యుదాఘాతంతో ఇద్దరు రైతుల మృతి

జగిత్యాల జిల్లాలో మంగళవారం విద్యుదాఘాతంతో ఇద్దరు రైతులు మృతి చెందారు.. పొలానికి కరెంటు పెటట్టడానికి వెళ్లి ఒకరు మృతి చెందగా, పొలం దున్నుతుండగా వైరు పడి మరొకరు బలయ్యారు..



విద్యుదాఘాతంతో మృతిచెందిన గంగమల్లయ్య, దేవయ్య

కోరుట్లరూరల్: జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన గనవేని గంగమల్లయ్య (60) అనే రైతు మంగళవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. గంగమల్లయ్య తనకున్న రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమిలో పంటలు వేశాడు.

మంగళవారం ఉదయం పంటకు నీరు పెట్టి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. విద్యుత్ మోటర్ వద్ద మరమ్మతు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మధ్యాహ్నం అవుతున్నా గంగమల్లయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లిచూసేసరికి మృతి చెంది ఉన్నాడు. భార్య భూమక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ కృష్ణకుమార్ తెలిపారు.

- **శనివారంపేటలో...**

కొడిమ్యాల: కొడిమ్యాల మండలం రాంసాగర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన శనివారంపేటకు చెందిన గాజుల దేవయ్య (58) అనె రైతు మంగళవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. కొడిమ్యాల హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య కథనం మేరకు దేవయ్య పొలంలో ట్రాక్టర్‌తో దున్నిస్తుతుండగా కరెంట్ స్తంభం నుంచి మోటార్ వరకు అమర్చి ఉన్న సర్వీస్ వైర్ తెగిపోయి పొలంలో పడిపోయింది. ఆ వైరును దేవయ్య కర్రతో తీస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు.

తమ్ముడిని హత్య చేసిన యువకుడి అరెస్టు



సంజీవ్ అరెస్ట్ చూపుతున్న పోలీసులు

జమ్మికుంట: సొంత తమ్ముడిని గొడ్డలితో నరికి చంపిన అన్నను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. జమ్మికుంట పరిధిలోని హనుమండ్లపల్లికి చెందిన మాడిశెట్టి భిక్షపతి-భాగ్య దంపతులకు ఇద్దరు కుమారులు సంజీవ్, మధు ఉన్నారు. తల్లి ఏడాదిన్నర క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. తండ్రి భిక్షపతి ఎఫ్‌సీఐలో హమాలీగా పని చేస్తుంటాడు. పెద్ద కొడుకు సంజీవ్ తండ్రి చేసే పనిలో ఆసరాగా నిలుస్తాడు. చిన్న కొడుకు మధు జులాయిగా తిరుగుతూ మద్యానికి బానిసయ్యాడు. నిత్యం డబ్బుల కోసం తండ్రి, అన్నను వేధింపులకు గురి చేసేవాడు. ఇదే క్రమంలో ఆదివారం రాత్రి తమ్ముడు మధు డబ్బులు కావాలంటూ అన్న సంజీవ్‌పై చేయి చేసుకున్నాడు. బయటికి వెళ్లిన సంజీవ్ తిరిగి రాత్రి ఇంటికి చేరుకున్నాడు. మధుపై గొడ్డలితో దాడి చేసేందుకు యత్నించగా, సంజీవ్ అతన్ని తోసేసి అదే గొడ్డలితో దాడి చేశాడు. దీంతో తీవ్ర రక్తస్రావం అయి మధు అక్కడికక్కడే మృతి చెందాడు. సంజీవ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

తంగళ్లపల్లి ఎస్ఐని మందలించిన మంత్రి కేటీఆర్

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి ఏస్ఐ వెంకటకృష్ణని మంత్రి కేటీఆర్ మందలించారు. తంగళ్లపల్లి మండలం జిల్లెల్లకు మంగళవారం మంత్రి కేటీఆర్ రాగా స్థానిక యువకులు ఏస్ఐ దురుసు ప్రవర్తన గురించి పిర్యాదు చేశారు. దీంతో మంత్రి అక్కడే ఉన్న ఏస్ఐని పద్దతి మార్చుకోవాలని మందలించారు. కష్టం చేసుకునే పేద వారిపై జరిమానాలు విధించేలప్పుడు స్థితి గతులను చూడాలని సూచించారు. నియోజక వర్గ ప్రజలు ఏళ్లుగా కష్టాలను ఎదుర్కొని ఇప్పుడుప్పుడే వెలుగులు నింపుకుంటున్న క్రమంలో పోలీస్ చర్యలతో విఘాతం తలెత్తే అవకాశం ఉంది అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ఇదేనా అని ప్రశ్నించారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామపంచాయతీ పరిధిలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన యువకుడు, కరీంనగర్ సమీపంలోని ఒక గ్రామానికి చెందిన యువతీ కరీంనగర్‌లో డిగ్రీ చదువుతున్నారు. ఇద్దరు ఒకరినొకరు ప్రేమించుకున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరు కలిసి రెండు రోజుల క్రితం తమతమ ఇళ్లనుంచి వెళ్లిపోయారు. పెద్దలు ఏమైనా చేస్తారనే భయంతో ఈ ప్రేమజంట మంగళవారం రాత్రి సుల్తానాబాద్ పోలీసులను ఆశ్రయించింది. విషయం తెలుసుకున్న యువతీ, యువకుల బంధువులు, కుటుంబసభ్యులు, గ్రామస్థులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. ఇరువర్గాలకు చెందిన పెద్దమనుషులు పోలీస్‌లు ప్రేమజంటతో సంప్రదింపులు జరుపుతున్నారు. పోలీసులు ఆ జంటకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు.

ద్విచక్ర వాహనం దహనం

తంగళ్లపల్లి: మండలంలోని సారంపల్లి గ్రామానికి చెందిన గోపాల్‌రావుకు చెందిన ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేశారు. తన ఇంటి ముందు నిలిపిన వాహనాన్ని మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దహనం అయ్యిందని పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇండియన్ పోలీస్ మెడల్స్ అందుకున్న పోలీసు అధికారులు



ముఖ్యమంత్రి నుంచి పతకాలు అందుకుంటున్న కరీంనగర్ రూరల్ ఏసీపీ తిరుపతి, ఏసీబీ డీఎస్పీ సుదర్శన్‌గౌడ్, ఫైర్ ఆఫీసర్ మల్లయ్య

కరీంనగర్ క్రైం: కరీంనగర్ రూరల్ ఏసీపీ పుప్ప తిరుపతి, ఏసీబీ డీఎస్పీ టి సుదర్శన్‌గౌడ్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్స్‌ను అందుకున్నారు. సమర్ధవంతమైన సేవలందించినందుకు గాను రూరల్ ఏసీపీ తిరుపతి, ఏసీబీ డీఎస్పీ టి సుదర్శన్ గౌడ్ ఈ మెడల్స్‌కు ఎంపికయ్యారు. 2009లో డీఎస్పీగా పదోన్నతి పొందిన తిరుపతి పోలీసు శాఖకు అందించిన సమర్ధవంతమైనసేవలకుగాను ఇప్పటి వరకు 25 ప్రశంసా పత్రాలు, 140 జీఎస్‌సీలు, నగదు రివార్డులు 80, మూడు కమెండేషన్లు, 1998లో సేవా పతకం, 2001లో ముఖ్యమంత్రి శౌర్య పతకం, 2004లో గ్యాలంటరీ అవార్డు, 2013లో ఉత్తమ సేవా పతకం, 2015లో యాంత్రిక్ సురక్షా సేవా పతకాలను అందుకున్నారు. 2012 నుంచి ఏసీబీ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న టి సుదర్శన్‌గౌడ్ విధినిర్వహణలో సమర్ధవంతమైన సేవలకుగాను 1997లో సేవా పథకం, 2009లో ఉత్తమ సేవా పతకం, 2016లో ఇండియన్ పోలీస్ మెడల్, 2016లో ముఖ్యమంత్రి సర్వోన్నత సేవా పతకం, ఐదు లక్షల నగదు రివార్డు, 25 కమెండేషన్లు, 60 నగదు రివార్డులు, 50 జీఎస్‌సీలు, 10 ప్రశంసా పత్రాలను అందుకున్నారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పోలీసు మెడల్స్‌ను అందుకున్న ఈ ఇద్దరి అధికారులను పలువురు అభినందించారు.

- **ఫైర్ ఆఫీసర్‌కు ఫైర్ సర్వీస్ మెడల్**

కరీంనగర్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బి మల్లయ్య మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఇండియన్ ఫైర్ సర్వీస్ మెడల్‌ను అందుకున్నారు. ఫైర్ ఆఫీసర్ మల్లయ్య 1987లో అగ్నిమాపక శాఖలో ఉద్యోగిగా చేరారు. అనంతరం 1990లో పదోన్నతి పొందారు. ఆయన 2012 నుంచి కరీంనగర్ ఫైర్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. అగ్ని ప్రమాదాల నియంత్రణ, ఆస్తులు, ప్రాణాల పరిరక్షణకు పాటు పడినందుకు గుర్తింపుగా ప్రభుత్వం ఆయనకు ఈ ప్రతిష్టాత్మక ఇండియన్ ఫైర్ సర్వీస్ మెడల్‌ను 2015లో ప్రకటించారు. ఈ మెడల్‌ను మంగళవారం సీఎం కేసీఆర్ ఫైర్ ఆఫీసర్ మల్లయ్యకు అందజేశారు. ఫైర్ ఆఫీసర్ మల్లయ్య ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఫైర్ సర్వీస్ మెడల్ పొందడంపై అగ్నిమాపక అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

రాజన్న క్షేత్రం.. భక్తజన సంద్రం


బోనాలతో విన్యాసం చేస్తున్న భక్తులు


కోడెమొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

వేములవాడ : దక్షిణకాశీ వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం మంగళవారం భక్తజన సంద్రంగా మారింది. శ్రావణమాసం సందర్భంగా నాలుగు రోజులుగా వరస సెలవులు కలిసిరావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో వేములవాడకు తరలివచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు కోడెమొక్కులు, కుంకుమ పూజ, శ్రీస్వామివారి కల్యాణం, సత్యనారాయణ వ్రతం తదితర ఆర్జిత సేవలలో పాల్గొన్నారు. రద్దీ అధికంగా ఉండడంతో లఘు దర్శనం అమలు చేశారు. ఫలితంగా అభిషేకం, అన్నపూజలను సోమేశ్వరాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు ఎదురుకాకుండా ఆలయ ఈవో దూస రాజేశ్వర్ నేతృత్వంలో ఏఈవోలు ఉమారాణి, దేవేందర్, హరికిషన్, సూపరింటెండెంట్లు నటరాజ్, వరి నర్సయ్య, హరిహరనాథ్, పరిశీలకులు నర్సింహమూర్తి, రామయ్యశర్మ, విద్యాసాగర్, పీఆర్వో చంద్రశేఖర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా మంగళవారం బద్దిపోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పించే భక్తులతో కిక్కిరిసిపోయింది. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు బారులు తీరారు.

'నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులను సీజ్ చేయాలి'

కలెక్టరేట్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులను ఆర్‌టీఓ అధికారులు సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.

మంగళవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆర్‌టీఓ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బాలసాని లెనిన్, సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో సోమవారం ప్రైవేటు స్కూల్‌లో చదువుకుంటున్న విద్యార్థిని అదే పాఠశాల బస్సు కింద పడి మృతిచెందిందని, పాఠశాల యాజమాన్యం, డ్రైవర్, ఆర్‌టీఓ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ఆర్‌టీఓ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సులు నడుస్తున్నా పట్టించుకోకుండా ఉండటం ద్వారానే ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. ఆర్‌టీఓ అధికారులు చూసి చూడనట్లు పోవడం ద్వారా ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. వెంటనే ఆర్‌టీఓ అధికారులు ఫిట్‌నెస్‌లేని, క్లీనర్‌లేని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే చనిపోయిన విద్యార్థిని కుటుంబానికి 10 లక్షలు పాఠశాల యాజమాన్యం చెల్లించాలని డ్రైవర్‌పై క్రిమినల్ కేసు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీపెల్లి దిలీప్, కల్వల శ్రీనివాస్, బుద్ధిమాని రాజశేఖర్, రమేష్, రాకేష్, పల్లె శ్యాం, శ్రీకాంత్, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

ఒకే కాన్పులో ముగ్గురు ఆడపిల్లల జననం


ఒకే ప్రసవంలో జన్మించిన శిశువులు

మెట్‌పల్లి: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ మహిళ ఒకే కాన్పులో ముగ్గురు ఆడపిల్లలు జన్మనిచ్చిన అరుదైన సంఘ టన మంగళవారం మెట్‌పల్లిలో జరిగింది. మెదక్ జిల్లా మాసంపల్లి గ్రామానికి చెందిన సిల్వేరి శోభ - సాయిలు కుటుంబం గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో నివాసముంటోంది. గర్భిణి అయిన సిల్వేరి శోభకు ఉదయం వేళలో పురిటి నొప్పులు రావడంతో ప్రసవం నిమిత్తం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకవచ్చారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అమరేశ్వర్ నేతృత్వంలో వైద్యులు పెంచలయ్య, మాధవి, సునీతలు వైద్యం అందించారు.

శోభ ఒకే ప్రసవంలో ముగ్గురు పండంటి ఆడపిల్లలకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డలు క్షేమంగా ఉన్నారు. పుట్టిన ముగ్గురు పిల్లలు ఒక్కొక్కరు కిలోన్నర బరువు ఉండి ఆరోగ్యకరంగా ఉన్నారని వైద్యులు అంటున్నారు. కాగా శోభకు ఇది రెండో కాన్పు. గత కాన్పులో ఓ మగ శిశువు జన్మించాడు. ప్రస్తుతం రెండో కాన్పులో ముగ్గురు ఆడపిల్లలు జన్మించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ముగ్గురు ఆడపిల్లలకు జన్మనివ్వడం సంతోషకరంగా ఉందని సిల్వేరి శోభ - సాయిలు దంపతులు తెలిపారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ ఆసుపత్రిలో గడిచిన పక్షం రోజుల్లో 70 కాన్పులు అయ్యాయని, స్వాతంత్ర్య దినోత్సవం రోజున తొమ్మిది కాన్పులు జరిపామని ఆసుపత్రి సూపరింటెండెంట్ అమరేశ్వర్, వైద్యులు పెంచలయ్య, మాధవి, సునీతలు తెలిపారు.

కాంగ్రెస్ సామూహిక నిరసన దీక్ష వాయిదా

కరీంనగర్ టౌన్: జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం సిరిసిల్లలో చేపట్టనున్న సామూహిక నిరసన దీక్షను వాయిదా వేసినట్లు డీసీసీ అధ్యక్షులు కటకం మృత్యుంజయం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్న మెగా టెక్స్‌టైల్ పార్క్ కార్యక్రమాన్ని ప్రభుత్వం వాయిదా వేసినందున తిరిగి సిరిసిల్లలో యథావిధిగా ప్రభుత్వం మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేస్తుందని ఆశిస్తూ ఈ దీక్షా కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పార్టీశ్రేణులు ఈ మార్పును గమనించి సహకరించాలని కోరారు.

కొండగట్టులో పోటెత్తిన భక్తజనం

మల్యాల : కొండగట్టు శ్రీఆంజనేయస్వామి సన్నిధానం మంగళవారం వేలాది భక్తజనంతో కిక్కిరిసింది. శ్రావణమాసం చివరి మంగళవారం, వరుస సెలవుల నేపథ్యంలో అంజన్న క్షేత్రం రద్దీగా మారింది. సోమవారం రాత్రికే కొండపైకి చేరుకున్న భక్తులు వేకువజాము నుంచే శ్రీస్వామివారి దర్శనానికి బారులు తీరారు. శ్రీస్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోగా, మంగళవారం సుమారు 30వేల వరకు భక్తులు అంజన్నను దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు. వందలాది వాహనాలతో కొండపైన గల జైజంక్షన్ వద్ద ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఉదయం 9గంటలకు ప్రారంభించాల్సిన వాహన పూజలు 10:30 వరకు ప్రారంభించకపోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదనపు లడ్డూల కౌంటర్ ఏర్పాటు చేయకపోవడం, తాగునీరు లేక భక్తులు అసౌకర్యానికి గురయ్యారు. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రముఖుల దర్శనాలను నియంత్రించారు. ఈవో అమరేందర్, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సునీల్ పర్యవేక్షించారు.



ఆలయం ఎదుట ఉన్న భక్తులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.


మిథునరాశి: (మే21-జూన్21): విద్యాసంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.


సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల అంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రజల అండదండలే తిరుగులేని ఆత్మబలం

● పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే.తారకరామారావు ● జిల్లా కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: శ్రామిక జనుల సౌభాగ్యం కోసం... సకల జనుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతోందని, ప్రజల అండదండలే మాకు తిరుగులేని ఆత్మబలాన్ని, అంకిత భావాన్ని పెంపొందిస్తోందని పురపాలక, ఐటీశాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రి కేటీ ఆర్ తివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. సాంస్కృతిక సంబురాలను తిలకించారు. వివిధశాఖల శకటాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను, వివిధ శాఖల ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ఆస్తులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు అట్టడుగుస్థాయి వరకు అభివృద్ధి ఫలాలను చేరవేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. బంగారు తెలంగాణకు సాకారం చేయడానికి కలిసి వస్తున్న వారందరిని అభినందిస్తున్నామన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు దేశవ్యాప్త ఖ్యాతి లభించడం మనందరికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో 652 జిల్లాలతో రాజన్న సిరిసిల్ల జిల్లా పోటీపడి జాతీయస్థాయిలో 20వర్యాంకు తెలంగాణలో మొదటి స్థానాన్ని సొంతం చేసుకుందని కొనియాడారు. ఓడీఎఫ్ జిల్లాగా ప్రత్యేకతను సంతరించుకుందన్నారు.ఇదేస్ఫూర్తితో అన్ని రంగాల్లో ధార్మిక, కార్మికక్షేత్రంగా జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని అన్నారు. దక్షిణకాశీగా పేరు గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి 400 కోట్ల రూపాయలను ప్రకటించి, వేములవాడ డెవలప్ మెంట్ అథారిటీ ద్వారా అభివృద్ధి పనులు కొనసాగుతు న్నాయన్నారు. జిల్లాలోని పలు తండాలు గ్రామపంచాయతీలుగా త్వరలో మారబోతున్నాయని అన్నారు.



వేడుకకు హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

● రూ.225 కోట్ల బట్ట ఉత్పత్తి.. కార్మికులకు నిరంతరం పని

తెలంగాణ షోలాపూర్‌గా ప్రసిద్ధి చెందిన సిరిసిల్ల చేనేత పరిశ్రమను బలోపే తం చేయడానికి ప్రభుత్వం పూనుకుందని.. కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడానికి త్రిముఖ వ్యూహం రూపొందించిందని మంత్రి అన్నారు. వస్త్రపరిశ్రమ ఉత్పత్తి చేసిన వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయడం, నూలు రసాయనాల కొనుగోలుకు రాయితీలు ఇవ్వడం.. మార్కెటింగ్ సౌకర్యం కల్పించడానికి చర్యలు చేపట్టామన్నారు. కార్మికులకు, ఆసాములకు నిరంతరాయంగా చేతినిండా పని ఉండే విధంగా ప్రభుత్వం ద్వారా అందించే రాజీవ్ విద్యామిషన్, కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు, ప్రభుత్వ శాఖలకు అవసరమయ్యే బట్టఉత్పత్తి అర్డర్లను సిరిసిల్ల పరిశ్రమకు ఇచ్చామన్నారు. రూ.225 కోట్ల బట్ట ఉత్పత్తికి అవకాశం ఇవ్వడం వల్ల కార్మికునికి రూ.15 నుంచి 20 వేల వరకు ప్రతినెలా వేతనాలు పొందుతున్నారన్నారు. ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్‌లకు అవసరమయ్యే బట్ట టెస్కో ద్వారా కొనుగోలు చేయడానికి ఆదేశించామన్నారు. ప్రతి కార్మికున్ని యజమానిగా మార్చేందుకు ఉచితంగా వర్క్‌షెడ్, 50శాతం రాయితీతో నాలుగు మరమగ్గాలను అందించడానికి మంజూరు చేస్తున్నామన్నారు. ఇందుకోసం మండేపల్లి శివారులో 84 ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నారు. సిరిసిల్ల మండలం సర్ధాపూర్‌లో 60 ఎకరాల స్థలంలో రూ.30 కోట్లతో అపెరల్ పార్కు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమానికి 18 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటాతో పొదుపు పథకం, 50శాతం నూలు రాయితీ పథకాలను అందిస్తున్నామని అన్నారు. కార్మికుల గ్రూప్ వర్క్‌షెడ్, అపెరల్ పార్కుల పనులను త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు.

● జిల్లాలో బీడు భూములు సస్యశ్యామలం...

కరువు జిల్లా రాజన్న సిరిసిల్ల జిల్లా రైతులకు సాగునీరు అందించి బీడు భూములను సస్యాశ్యామలం చేయాలన్న లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా 1464 కోట్లతో చేపట్టిన మధ్యమానేరు ప్రాజెక్ట్ పనులు వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్యాకేజీ 9 ద్వారా మధ్యమానేరు నుంచి ఎగువ మానేరు ప్రాజెక్ట్ వరకు 11.634 టీఎంసీల నీటిని ఎత్తిపోయడం వల్ల వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాలో 86 వేల 150 ఎకరాల అయకట్టుకు సాగునీరు అందించనున్నామన్నారు. 9, 10, 11, 12, ప్యాకేజీ పనుల ద్వారా లక్షా 53 వేల 150 ఎకరాలు శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా 52 వేల ఎకరాలు కలుపుకుంటే జిల్లాలో 2 లక్షల 4 వేల 865 ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు.

● 24 గంటల విద్యుత్‌తో సమస్యలు

తెలంగాణ ప్రభుత్వం విద్యుత్‌రంగంలో విప్లవాత్మకమైన అభివృద్ధిని సాధించిందని మంత్రి కేటీఆర్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయడానికి చర్యలు తీసుకున్నామని, దీనివల్ల క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు, యువకులు తన దృష్టికి తీసుకవచ్చారని వారి సూచనల మేరకు ముందుకు వెళతామని అన్నారు.

● రూ .1132 కోట్లతో మిషన్ భగీరథ పనులు

తెలంగాణలో నదులను అనుసంధానం చేయడం ద్వారా ప్రతి ఇంటికి నల్లా ద్వారా సురక్షిత తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ పథకం చేపట్టామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ పథకం కింద జిల్లాలోని 13 మండలాల పరిధిలో 341 ఆవాసాలలో నివసిస్తున్న 5 లక్షల 50 వేల మంది ప్రజలకు తాగునీరు అందించేందుకు 1132 కోట్ల రూపాయలతో పనులు చేపట్టామని రానున్న డిసెంబర్ చివరిలోగా ఇంటింటికి నల్లానీరు అందించడానికి పనులు శరవేగంగా కొనసాగిస్తున్నామని అన్నారు. జిల్లాలో 625 చెరువులలను మూడు దశల్లో 194 కోట్ల రూపాయలతో 295 చెరువుల పునరుద్దరణ చేపట్టామని వీటిలో 162 చెరువు పనులను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. వేములవాడ గుడి చెరువును అభివృద్ధి పరుస్తున్నాం. జిల్లాలోని 625 చెరువులు అన్యాక్రాంతం కాకుండా చూసేందుకు వాటికి జియో ట్యాగింగ్ చేశామన్నారు.

● త్వరలో ఇండస్ట్రియల్ పార్కు

జిల్లాలో త్వరలోనే జిల్లాలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని మంత్రి అన్నారు. సిరిసిల్ల మండలం పెద్దూర్‌లో 120 ఎకరాలలో, తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామం సమీపంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు నిర్ణయించామని అన్నారు. ఈ పరిశ్రమల వల్ల జిల్లాకు చెందిన వేలాది మంది నిరుద్యోగ యువకుల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. జిల్లాలోని గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో 50 ఎకరాలలో ఫుడ్ ప్రాసెసింగ్ పార్క్‌నుకూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

● హరితహారంలో పారదర్శకతకు జియో ట్యాగింగ్...

హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కకు జియోట్యాగింగ్ చేస్తున్నామని కేటీఆర్ అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 46 లక్షల 60 వేల మొక్కలను నాటామని అన్నారు. అంతేకాకుండా తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల దగ్గర 5 ఎకరాలలో శ్వేత వనంను ఏర్పాటు చేస్తున్నామని, సిరిసిల్ల కొత్త చెరువు ప్రక్కన స్మృతి వనంను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.

● పేదల సంక్షేమానికి కృషి

జిల్లాలో లక్ష 11వేల 503 మంది వృద్దాప్య, వితంతు, గీత, చేనేత, బీడి కార్మికులు వికలాంగులకు ప్రతినెల 11 కోట్ల 15 లక్షల రూపాయల పెన్షన్లు కింద పంపిణీ చేస్తున్నామని మంత్రి అన్నారు. జిల్లాలో కొత్తగా 1655 మంది ఒంటరి మహిళలకు జీవన భృతి కింద పెన్షన్‌లను అందిస్తున్నామన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద జిల్లాలో అర్హులైన వారందరికీ 75 వేల 116 చొప్పున ఆర్థిక సాయం, ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాల మంజూరుకు పెద్ద ఎత్తున రాయితీని ఇస్తున్నామని అన్నారు. జిల్లాలో 344 చౌక ధరల దుకాణాల ద్వారా లక్షా 67 వేల 556 కుటుంబాలలోని 4 లక్షల 93వేల 576 మందికి ఆహార భద్రతా కార్డులు, అంత్యోదయ ఆహార భద్రతా కార్డులు, అన్నపూర్ణ కార్డుల ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేయడంతో పాటు జిల్లాలో సంక్షేమ వసతి గృహాలను, మధ్యాహ్న భోజన పథకంకు ప్రతి నెల 2 వేల 549 క్వింటాళ్ల సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామన్నారు. దళితులకు భూమి కొనుగోలు పథకం ద్వారా జిల్లాలో సుమారు 120 మంది లబ్ధిదారులకు 450 ఎకరాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బ్యాంకు లింకేజీ క్రింద 7,154 సంఘాలకు రూ.162 కోట్ల 53 లక్షల రుణం అందించే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

● వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి..

నిరుపేదల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లాలో మెరుగైన వైద్య సేవలందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. వేములవాడ మండల తిప్పాపూర్ గ్రామంలో 22 కోట్ల 50 లక్షల రూపాయలతో వంద పడకల ప్రాంతీయ వైద్యశాల భవనం నిర్మాణం కొనసాగుతుందని అన్నారు. సిరిసిల్ల ప్రాంతీయ వైద్యశాలలో 36 లక్షల రూపాయల వ్యయంతో రక్తనిధిని మంజూరు చేశామని, ఇదే ఆసుపత్రిలో 13 కోట్ల రూపాయలతో కొత్తగా 50 పడకల మాతాశిశు సంరక్షణ కేంద్రం మంజూరు చేశామని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 7వేల 853 గర్భవతులు పేర్లు నమోదు చేసుకున్నారని 614 మందికి కేసీఆర్ కిట్‌లను అందించామని అన్నారు.

● మౌలిక వసతులకు ప్రాధాన్యం...

జిల్లాలో మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇస్తున్నామని, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణం ఇతరత్రా 4167 అభివృద్ధి పనులను 588 కోట్ల రూపాయలతో చేపట్టగా వాటిలో 2303 పనులు పూర్తిచేశామని మంత్రి తెలిపారు.

● అన్ని హంగులతో జిల్లా కేంద్రం సుందరీకరణ....

అన్ని హంగులతో జిల్లాకేంద్రం సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయని.. సిరిసిల్ల పట్టణంలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు రూ.56 కోట్లతో జరుగుతున్నాయని మంత్రి అన్నారు.

● జిల్లా అభివృద్ధికి రైలు మార్గం

జిల్లా ప్రజల దశాబ్దాల కల రైలు మార్గం. ఉమ్మడి రాష్ట్రంలో నాటి పాలకులు ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తూ వచ్చారని మంత్రి ఆరోపించారు.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కొత్తపల్లి- మనోహరాబాద్ రైలుమార్గం ప్రాజెక్టును చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించారన్నారు. వేములవాడ, సిరిసిల్ల మీదుగా వెళ్లే ఈ రైలు మార్గం అందుబాటులోకి వస్తే జిల్లా అభివృద్ధికి ఆయువు పట్టుగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డ్రైవింగ్ శిక్షణ, పరిశోధ న సంస్థను 16 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలో సువిశాల 20 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయనున్నామని అన్నారు.

● పెరిగిన సాగు దిగుబడి....

మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్దరణకు తోడు వర్షాలు సమృద్ధిగా కురవడం వల్ల గతంలో ఎన్నడూ లేని విధంగా వరిసాగు విస్తీర్ణంలో జిల్లాలో పెరిగిందని మంత్రి అన్నారు. జిల్లా వ్యాప్తంగా 162 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 36 వేల 424 మంది రైతుల నుంచి రూ 298 కోట్ల విలువైన 197123 మెట్రిక్ టన్నుల ధాన్యంకు కొనుగోలు చేశామన్నారు. ధాన్యం డబ్బులను రైతుల ఖాతాలకు నేరుగా జమచేశామని,. ఈ ఖరీఫ్ సీజన్‌లో కూడా రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు.

● శాంతి భద్రతల పరిరక్షణ

ప్రశాంతమైన పరిస్థితుల్లో వుండే రాష్ట్రం, జిల్లాయే అభివృద్ధికి బాటలు వేయగలుగుతుందని... శాంతి భద్రతల పరిరక్షణలో ఎటువంటి రాజీలేకుండా ముందుకు సాగుతున్నామని మంత్రి అన్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే పేద ప్రజలు నకిలీ ఎజెంట్‌ల వల్ల మోసపోకుండా చూసేందుకు జిల్లా కేంద్రంలో గల్ఫ్‌సెల్‌ను ఏర్పాటు చేశామన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

● కుల వృత్తులకు పూర్వ వైభవం

కులవృత్తులకు పూర్వవైభవం కల్పించే దిశగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి అన్నారు. యాదవ, కురుమలకు, ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రత్యేక గొర్రెల అభివృద్ధి పథకంను ప్రభుత్వం ప్రవేశపెటిందని.. ఈ పథకం కింద జిల్లాలో 16162 మంది లబ్ధిదారులను గుర్తించామని అన్నారు. జిల్లాలో మత్స్య రంగం అభివృద్ధికి విశేష ప్రాధాన్యం ఇస్తున్నామని, గత సంవత్సరం వర్షాకాలంలో వందశాతం రాయితీ పై ఎగువ మానేరు జలాశయం లో 10 లక్షల 50 వేల చేపపిల్లలు, 95 చెరువుల్లో 20 లక్షల చేప పిల్లలను ఉచితంగా వదిలామని త్వరలోనే రెట్టింపు చేప పిల్లలను వదులుతామని అన్నారు. నాయి బ్రాహ్మణులకు అధునాతన సెలూన్లు, రజకులకు వాషింగ్ మిషన్లను విశ్వకర్మలకు, కల్లు, గీత, కుమ్మరి, వృతిదారులకు పథకాలు అందిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్, జడ్పీ చైర్మన్ తుల ఉమ, ఎస్పీ విశ్వజిత్ కాంపాటి, జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌భాషా, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీవో పాండురంగ, మాజీ ఎమ్మెల్యే ఆర్ పాపారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అకునూరి శంకరయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, మార్కెట్ కమిటీ చైర్మన్ జిందం చక్రపాణి, మహిళా అర్గనైజర్ గుగులోతు రేణ, వెలమ సంక్షేమ మండలి జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, జడ్పీటీసీ తోట ఆగయ్య, మాజీ చైర్మన్ నర్సయ్య, సెస్ చైర్మన్ దోర్నాల లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఎంపీ కవిత, తదితరులు



గోల్కొండ కోటలో వేడుకకు హాజరైన ప్రముఖులు

జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్



రాజీవ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి తదితరులు



వేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డీజీపీ అనురాగ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్పీ సింగ్



జెండా ఊంఛా రహే హమారా..

గోల్కొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

చారిత్రక గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు జెండావిష్కరణ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు విభాగాల అధిపతులు ఈ వేడుకకు హాజరయ్యారు.







గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన పలు విభాగాల అధిపతులు, ఎంపీలు జితేందర్ రెడ్డి, కేశవరావు, కేంద్ర మంత్రి దత్తాత్రేయ తదితరులు



విశిష్ట సేవా పురస్కారాలు సాధించిన ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, వాకాటి కరుణ, ఎండీ షఫీవుల్లా, ఇతర అధికారులు





ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్, ఘంటా చక్రపాణి తదితరులు


సిరిసిల్లలో విద్యార్థుల ప్రదర్శనలు


వేములవాడలో వేడుకలలో పాల్గొన్న విద్యార్థులు


సిరిసిల్లలలో విద్యార్థుల ప్రదర్శనలు


సిరిసిల్లలో విద్యార్థుల నృత్యాలు

వందే మాతరం

- సిరిసిల్లలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు


వేములవాడలో విద్యార్థుల నృత్యాలు






విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు


విద్యార్థుల నృత్యాలు


వేములవాడలో చిన్నారుల వేషధారణలు


రుద్రంగిలో జెండాలతో ర్యాలీగా వస్తున్న విద్యార్థులు


అగ్ని మాపక శకట ప్రదర్శన


వ్యవసాయ శకటం


వివిధ శాఖల శకటాల ప్రదర్శన





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంత మంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిట లాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND FOR FUN CAME CAN CAR AND ARE TOO WHAT

జతపరచండి



చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

రంగులు వేయండి




చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

రాంబాబు : !!!!!!!!

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
చెప్పగలరా? : వధువు

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

- **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00
- **రాఘవేంద్ర** కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
- **సంపూర్ణ** - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
- **శ్రీదేవి** - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
- **శ్రీరమణ** కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
- **నాగేంద్ర** ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
- **రాజ్యలక్ష్మి** ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
- **రంగ** ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
- **శారద** - కాప్రా 11.00,2.00,6.00,9.00
- **శ్రీరామ** - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
- **సంతోష్** - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15
- **స్వప్న** ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
- **సత్యం** ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
- **వైజయంతి** - నాచారం 11.00,2.00,6.00,9.00
- **అలంకార్** - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
- **సాయిరంగ** - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
- **విమల్** - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
- **కళ్యాణి** - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
- **శ్రీదేవి** - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
- **సెన్సేషన్** ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00
- **యాదగిరి** - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15
- **శివరంజని** డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
- **ముకుంద్** - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

- Asian Laxmikala Cinepride - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15
- Asian SPR Multiplex Kukatpally - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40
- Asian Cinemas - అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
- Asian Radhika - కాప్రా 10.40,1.25,4.30,10.30
- Asian Shiva Ganga - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
- Asian Cine Square Uppal - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40
- Prasads - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45
- PVR Inorbit Mall - 10.20,11.25,1.30,4.40,7.50,11.00
- PVR RK Complex - ఎ/సి - 10.00,4.10,7.40,11.10
- PVR Central Mall - 10.10,1.20,4.20,7.50,11.00
- PVR Froum Mall - 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00
- INOX GVK - 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40
- INOX - 10.00,1.00,4.05,7.10,10.15
- Cinemas Ameerpet - 10.00,1.00,4.10,7.15,10.25
- Cinemas Shameerpet - ఎ/సి - 10.00,1.00,7.10,10.20
- Cinépolis Kukatpally - 10.00,1.05,4.10,5.00,7.15,10.20
- Cinépolis CCPL - Malkajgiri - 10.00,1.05,4.10,7.15,8.00,10.20
- Cinépolis Attapur - 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00
- Tivoli Secunderabad - ఎ/సి - 10.40,1.50,4.40,10.50
- Cine Planet - కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30
- Mirai Cinemas - 10.50,1.50,8.00,11.00
- ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
- BVK Multiplex L.B.Nagar - 10.45,1.45,4.45,10.30
- Asian Cinemas - హన్మకొండ 10.30,4.25,10.15
- Geetha Asian - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30
- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25
- SVC ప్రతిమ - కరీంనగర్ 1.50,4.40

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15

PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45

PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR FORUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX ఎ/సి - 10.10,4.05,10.00

BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MULTIPLEX 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

HVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40

- వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC CINEMAS సంగీత - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15

షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - అలియాబాద్ 11.15,2.15,6.15,9.15


మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి　సాయిపూజ - సూరారం

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్　లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్

ఈ నెల 18న
బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

శివపార్వతి ఎ/సి - కూకట్‌పల్లి
వెంకటాద్రి ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్

- PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
- PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
- PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
- PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
- INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
- INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
- Big Cinemas Ameerpet బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
- Big Cinemas Shameerpet లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
- Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
- Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
- TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
- Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- లక్ష్మీకళ - మూసాపేట్
- ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
- ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
- MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
- ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
- ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

జెమిని మయూరి - వరంగల్ | సాయికృష్ణ - కరీంగనగర్ | దేవి ఎ/సి - నిజామాబాద్
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం | శ్రీనివాస - మహబూబ్‌నగర్ | కృష్ణప్రియ ఎ/సి - కోదాడ

మరియు అభిమాన థియేటర్లలో

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 4వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.15,9.15 | SVC **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

- PRASADS 11.15,2.00,4.45,8.00,10.45
- PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25
- PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15
- PVR ఎ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35
- PVR - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20
- Big Cinemas Ameerpet బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30
- Big Cinemas Shameerpet బిగ్‌సినిమాస్ - శామీర్‌పేట్ 10.30PM
- Cinépolis మంజీరామాల్ - కూకట్‌పల్లి1.00,8.00
- Cinépolis సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00
- Cinépolis Attapur మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM
- TIVOLI టివోలి ఎ/సి -11.00,4.50,7.50
- Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40
- మీరజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10
- ASIAN - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40
- ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15
- INOX జివికె - బంజారహిల్స్ 2.00,7.30
- INOX ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00
- ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30
- ASIAN - అత్తాపూర్ 10.50,4.40,10.25
- ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 1.45,7.40
- ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
- MULTIPLEX బివికె ఎ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45
- Cinetown ఎ/సి - మియాపూర్ 2.45,9.30
- ASIAN ఎ/సి - హన్మకొండ - 1.45,4.30
- GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30
- ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.15,6.15 | **జ్యోతి** - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 | **శ్రీసాయిరాం** - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | **సుష్మ** - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00 | **నర్తకి** - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి 70 ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ

సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

స్వాతంత్ర్య దినోత్సవ దృశ్యమాలిక



మహిళా సంఘాలకు రుణాలను అందజేస్తున్న మంత్రి కేటీఆర్



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మంత్రి కేటీఆర్



వేడుకల్లో ప్రజలతో ఉల్లాసంగా మంత్రి కేటీఆర్

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా
F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

16	1	18	20	14	15	18	3	18	5	1	20	15	18
P	A	R	T	N	E	R	C	R	E	A	T	O	R
-1	+1	-2	+1	-3	+1	-4	-1	+1	-2	+1	-3	+1	-4
O	B	P	U	K	F	N	B	S	C	B	Q	P	N
15	2	16	21	11	6	14	2	19	3	2	17	16	4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాసారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

1	2	3	4	5	6	6	4	2	1	3	5
C	O	U	S	I	N	N	S	O	C	U	I
1	2	3	4	5	6	6	4	2	1	3	5
R	E	A	S	O	N	N	S	E	R	A	O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRPగా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

19	13	9	12	5	12	1	21	7	8
S	M	I	L	E	L	A	U	G	H
+1	+2	+3	+4	+5	+1	+2	+3	+4	+5
T	O	L	P	J	M	C	X	K	M
20	15	12	16	10	13	3	24	11	13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

9	3	5	2	9	7
I	C	E	B	I	G
-1	-2	-3	-1	-2	-3
H	A	B	A	G	D
8	1	2	1	7	4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

20	1	2	12	5	3	8	1	9	18
T	A	B	L	E	C	H	A	I	R
+1	+3	+5	+7	+9	+1	+3	+5	+7	+9
U	D	G	S	N	D	K	F	P	A
21	4	7	19	14	4	11	6	16	27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ----------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: ---------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: ---------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే
L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : -----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే
4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడీబిఎంతోపాటు పిహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం


కొమ్ము సుందర్‌రాజు

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

			25) డి	34) ఎ	43) ఎ
1) ఎ	9) డి	17) బి	26) డి	35) బి	44) సి
2) సి	10) బి	18) బి	27) సి	36) సి	45) ఎ
3) సి	11) సి	19) డి	28) డి	37) డి	46) బి
4) డి	12) డి	20) సి	29) ఎ	38) ఎ	47) బి
5) ఎ	13) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) డి
6) బి	14) సి	22) బి	31) సి	40) సి	49) డి
7) సి	15) బి	23) సి	32) ఎ	41) డి	50) ఎ
8) ఎ	16) ఎ	24) ఎ	33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

ఉత్తమ సేవలకు ప్రశంసలు







మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే రమేష్ బాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకుంటున్న జేసీ, డీఆర్వో, తదితరులు

